



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక — ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 1 సంచిక : 201 పేజీలు : 8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : తాడేపల్లిగూడెం ఆదివారం 7 జూన్ 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 201 PAGES : 8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : THADEPALLI GUDEM SUN 7 JUNE 2026 PRICE : 1/- RS

Simultaneously Published form : Thadepalligudem, Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa,,SPSR Nellore, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur

# సర్వే చేస్తాం... తేడాగా ఉన్నవాళ్లను వదిలించుకుంటాం

## క్యాడర్ కు చంద్రబాబు క్లారిటీ

- పనితీరు ఆధారంగానే పార్టీలో గుర్తింపు ఉంటుందని చంద్రబాబు స్పష్టీకరణ
- తప్పులు చేసేవారిని వదిలించుకుంటానని హెచ్చరిక
- డీఎస్సీపై 'గొడ్డలి పార్టీ' దుష్ప్రచారాన్ని ఆధారాలతో తిప్పికొట్టామన్న ముఖ్యమంత్రి
- లోకేష్ పట్టుదలతో పనిచేసి మంగళగిరిని టీడీపీకి కంచుకోటగా మార్చారని ప్రశంస
- ఎన్నికల హామీలను నెరవేరుస్తున్నామని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని శ్రేణులకు సూచన



పెన్ పవర్ డెస్క్:తెలుగుదేశం పార్టీలో ఇకపై పనితీరే ప్రామాణిక మని, తప్పులు చేసే వారిని, తేడాగా వ్యవహరించే వారిని వదిలించుకుంటానని ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు తీవ్రస్థాయిలో హెచ్చరించారు. పార్టీ పదవుల నుంచి ఎన్నికల టిక్కెట్ల కేటాయింపు వరకు నిరంతరం సర్వేలు చేయిస్తానని, ప్రజలు, కార్యకర్తల అభిప్రాయాలకు అనుగుణంగానే నిర్ణయాలు ఉంటాయని ఆయన తేల్చి చెప్పారు. శనివారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో శిక్షణ పొందుతున్న క్లస్టర్ ఇన్‌చార్జ్‌లతో నిర్వహించిన 'కాఫీ కబుర్లు' కార్యక్రమంలో ఆయన పాల్గొని, పార్టీ భవిష్యత్ వ్యూహాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, "ఇకపై పార్టీకి ఓటమి లేదు, రాదు. ఆ స్థాయిలో జాగ్రత్తలు తీసుకుంటున్నాం. ప్రజలతో మంచిగా ఉంటున్నాం, ప్రజాస్వామ్యాన్ని గౌరవిస్తున్నాం, సంక్షేమం–అభివృద్ధి రెండు కళ్లుగా పనిచేస్తున్నాం. అన్నింటికీ మించి ఆత్మవిమర్శ చేసుకుంటున్నాం. అందుకే ఓటమి మన దరికి చేరదు. రాష్ట్రం, పార్టీ శ్రేయస్సు కోసం తప్పులు చేసిన వారిని, తేడాగా ఉన్నవారిని వదిలించుకోవడానికి వెనుకాడను" అని స్పష్టం చేశారు.గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కష్టపడాలని సూచిస్తూ, మంగళగిరి

- మిగతా 2లో



# స్పేర్‌సిటీ.. భవిష్యత్ టెక్నాలజీకి వారధి

- మాస్కోలో వ్యాధి నిర్ధారణ చేసే ఏటీఎం... నారా లోకేష్ ఆశ్చర్యం
- మాస్కోలోని స్బేర్ సిటీని సందర్శించిన మంత్రి నారా లోకేష్
- వ్యాధి నిర్ధారణ చేసే స్బేర్ బ్యాంక్ ఏటీఎంను పరిశీలన
- ఏఐ, క్వాంటం టెక్నాలజీపై ప్రజెంటేషన్ ఇచ్చిన ప్రతినిధులు
- డిజిటల్ హెల్త్‌కేర్, సైబర్ సెక్యూరిటీ సొల్యూషన్స్‌పై ఆరా

పెన్ పవర్ డెస్క్:రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రష్యా రాజధాని మాస్కోలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన అక్కడి ప్రతిష్టాత్మక స్బేర్ సిటీని సందర్శించి, ఆధునిక సాంకేతికతను పరిశీలించారు. టెక్నాలజీ రంగంలో వస్తున్న విప్లవాత్మక

- మిగతా 2లో



# అసలు నువ్వెవరు?

## ప్రకాశ్ రాజ్‌పై జనసేన నేత తీవ్ర ఆగ్రహం

- షూటింగ్‌లకు ప్రకాశ్ రాజ్ ఎప్పుడైనా సమయానికి వచ్చారా అని నిలదీత
- దేశానికి, తెలంగాణకు ఆయన చేసిన సేవ ఏంటని ఎద్దేవా
- గద్దర్ విషయంలో పవన్ కల్యాణ్‌ను విమర్శించే హక్కు లేదని వ్యాఖ్య

పెన్ పవర్ డెస్క్:నటుడు ప్రకాశ్ రాజ్‌పై తెలంగాణ జనసేన నాయకుడు సాగర్ తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు. జనసేన పార్టీ, ఆ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ గురించి మాట్లాడే హక్కు ప్రకా శ్ రాజ్‌కు

- మిగతా 2లో

# కూటమి ప్రభుత్వాన్ని నిలదీసే ఏకైక మొనగాడు జగన్



- కూటమి ప్రభుత్వంలో నిరుద్యోగులు, రైతుల మోసపోయారన్న కన్నబాబు
- హామీలు నెరవేర్చామని కూటమి నేతలు దేవుడిపై ప్రమాణం చేసి చెప్పగలరా అని సవాల్
- గత ప్రభుత్వ పథకాలను కాపీ కొడుతూ ప్రభుత్వం కాలక్షేపం చేస్తోందని మండిపాటు

- మిగతా 2లో



# గుడివాడ అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధం

- రూ. 4.77 కోట్ల అభివృద్ధి పనులకు వెనిగండ్ల రాము శంకుస్థాపన
- ప్రజలకు సురక్షితమై త్రాగునీరు అందించడమే తమ ధ్యేయమని వ్యాఖ్య
- గతంలో నిర్లక్ష్యానికి గురైన పనులను వేగంగా పూర్తి చేస్తున్నామని వెల్లడి

- మిగతా 2లో






# రుతుపవనాలు వచ్చేశాయి..

- ఆంధ్రప్రదేశ్‌లోకి ప్రవేశించిన నైరుతి రుతుపవనాలు
- రాయలసీమ ప్రాంతాన్ని తొలుత తాకినట్లు ప్రకటించిన విపత్తుల నిర్వహణ సంస్థ
- ఈ ఏడాది రాష్ట్రంలో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం
- తరచూ విరామాలు తీసుకుంటూ రుతుపవనాల గమనం సాగే సూచనలు
- కొన్ని జిల్లాల్లో వర్షాలు, మరికొన్ని జిల్లాల్లో అధిక ఉష్ణోగ్రతలకు అవకాశం

పెన్ పవర్ డెస్క్:రాష్ట్ర ప్రజలు ఎదురుచూస్తున్న నైరుతి రుతుపవనాలు ఎట్టకేలకు ఆంధ్రప్రదేశ్‌లోకి ప్రవేశించాయి. శనివారం రాయలసీమ ప్రాంతాన్ని రుతుపవనాలు తాకినట్లు రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) అధికారికంగా ప్రకటించింది. ఐఎండి అంచనాల ప్రకారం, త్వరలోనే రాష్ట్రంలోని మిగిలిన ప్రాంతాలకూ విస్తరించేందుకు వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని తెలిపింది. గత ఏడాదితో పోలిస్తే ఈసారి రుతుపవనాల రాక కాస్త ఆలస్యమైంది. గత సంవత్సరం

- మిగతా 2లో

# బొద్దింకలు రోడ్డెక్కలేవన్నారు, ఇదిగో వచ్చేశాం

## జంతర్ మంతర్‌లో అభిజిత్ దీప్కే

- ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద కాక్రోచ్ జనతా పార్టీ తొలి నిరసన
- కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు డిమాండ్
- నీట్ పేపర్ లీక్, సీబీఎస్ఈ ఫలితాల అవకతవకలపై ఆందోళన




దేశవ్యాప్త విద్యా వ్యవస్థలో నెలకొన్న సమస్యలపై యువత గళమెత్తింది. సోషల్ మీడియా వేదికగా సంచలనం సృష్టించిన 'కాక్రోచ్ జనతా పార్టీ' (సీజేపీ) శనివారం ఢిల్లీలోని

- మిగతా 2లో




# బెదిరింపులు వద్దు.. ప్రశ్నించడం మా హక్కు

పెన్ పవర్ డెస్క్:సోషల్ మీడియాలో ఎప్పుడూ చురుగ్గా ఉంటారు ప్రకాశ్ రాజ్ . సామాజిక, రాజకీయ అంశాలపై తన అభిప్రాయా లను నిర్మొహమాటంగా వెల్లడిస్తుంటారు. తాజాగా జనసేన పార్టీ

- మిగతా 2లో

# అంగన్వాడీ కార్యకర్తలకు ఏఐ ఎనేబుల్డ్ ఏఇ స్క్రీన్డీ శిక్షణ




**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. జూన్ 06.** పెంటపాడు మండలం పరోధిలోని శనివారం పెంటపాడు పోస్ట్ బేసిక్ హై స్కూల్ నందు అంగన్వాడీ కార్యకర్తలకు ఏఐ ఎనేబుల్డ్ ఏఇ స్క్రీన్డీ శిక్షణ కార్యక్రమం నిర్వహించడమైనది. ఈ కార్యక్రమం లో సీడీపీఓ టీఎల్ సరస్వతి పాల్గొని ఈ శిక్షణ కార్యక్రమం వలన నవచేతన అనే ఒకకొత్త యాప్ ద్వారా అంగన్వాడీ కేంద్ర పరిధిలోని 0–6 సంవత్సరాల పిల్లలో స్క్రీనింగ్ చేయడం ద్వారా పిల్లల్లో వచ్చే అభివృద్ధి లోపాలను ముందుగా గుర్తించుట ద్వారా సరిఅయిన సమయంలో తగిన జాగ్రత్త లు పాటించి పిల్లల సమగ్రభివృద్ధికి కృషిచేయవచ్చని తెలియచేసారు. అంగన్వాడీ కార్యకర్తలు స్క్రీనింగ్ మాత్రమే చేస్తారని వ్యాధినిర్ధారణ ఈ యాప్ ద్వారా చేయరని స్క్రీనింగ్ చేసినతరువాత డీఈ ఐ సి కి రిఫర్ చేయడం జరిగితుంది అని అలాగే ఈ కార్యక్రమం విజయవంతం గా నిర్వహించడానికి తల్లితండ్రులు కార్యకర్తలకు పూర్తి సహకారం అందించాలని తెలియచేసారు.ఈ కార్యక్రమం లో ఐసిడిఎస్ సూపెర్వైజర్స్ సీఎహ్ కె దుర్గా భవాని, ఎమ్.సుజాత మరియు అంగన్వాడీ కార్యకర్తలు హాజరైనారు.

పెన్ పవర్
పోలవరం - ఏలూరు
తూర్పుగోదావరి - పశ్చిమ గోదావరి

## నియోజకవర్గాన్ని అపూర్వ రీతిలో అభివృద్ధి చేసిన సాటిలేని శాసన సభ్యులు, నాయకుడు బొలిశెట్టి



**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. జూన్ 06:** పదవీ బాధ్యతలు చేపట్టిన రెండేళ్లలోనే తాడేపల్లిగూడెం నియోజకవర్గాన్ని అపూర్వ రీతిలో అభివృద్ధి చేసిన శాసన సభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ సాటిలేని నాయకుడని పుల్లా బాబి అధ్యక్షతన పెంటపాడు మండల జనసేన నాయకులు పేర్కొన్నారు. పెంటపాడు ఆర్య వైశ్య కల్యాణమండపం లో శనివారం పెంటపాడు మండల జనసేన పార్టీ ఆధ్వర్యంలో మీడియా సమావేశం జరిగింది.కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి రెండేళ్లు పూర్తఅయిన సందర్భంగా నిర్వహించిన ఈ సమావేశంలో వ్యక్తులు మాట్లాడుతూ తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో బొలిశెట్టి శ్రీనివాస్ ఉత్తమ పనితీరు పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. పెంటపాడు మండలంలో గత 20 ఏళ్లలో ఎన్నడూ లేని అభివృద్ధి జరిగిందన్నారు.గతంలో వైసిపి హయాంలో దోపిడీ పాలన జరిగిందని విమర్శించారు. ఈ సమావేశంలో పెంటపాడు మండల ప్రజాపరిషత్ అధ్యక్షురాలు కట్టుబోయిన వెంకటలక్ష్మి, జనసేన పెంటపాడు మండల అధ్యక్షుడు పుల్ల బాబి గోదావరి జిల్లాల వీర మహిళ సమన్వకర్త ద్వారకాతిరుమల టెస్ట్ బోర్డు మెంబర్ కసిరెడ్డి మధులత, జనసేన జిల్లా కార్య దర్శి కొనగళ్ల హరనాథ్, ఎంపీపీ కట్టుబోయిన వెంకటలక్ష్మి, చెరుకూరి సోమశేఖర్, కొవ్వూరి లక్ష్మణరెడ్డి, మైలవరపు పెద్దబాబు, కట్టుపోయిన కృష్ణ ప్రసాద్, కాజులూరి మల్లేష్ బోరాడ శ్రీనివాస్, తానేటి క్రాంతి, తదితరులు పాల్గొన్నారు

# మునికూడలి ఘాట్‌ను జాతీయ ఆదర్శ గ్రామీణ పుష్కర ఘాట్




**రాజమహేంద్రవరం, పెన్ పవర్, జూన్ 6 :** రానున్న గోదావరి పుష్కరాల నేపథ్యంలో మునికూడలి గ్రామాన్ని మురికి నీరు రహిత, ఆధ్యాత్మిక––పర్యాటక కేంద్రంగా సమగ్ర అభివృద్ధికి కార్యాచరణ సిద్ధం చేయాలని , భవిష్యత్ కోసం దిక్సూచిగా నిలపాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశించారు. శనివారం అమరావతి నుంచి నిర్వహించిన సమీక్ష సమావేశంలో పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణ తేజ్, జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఆధ్వర్యంలో జిల్లా యంత్రాంగం సిద్ధం చేస్తున్న ప్రతిపాదనలపై విస్తృతంగా చర్చించి పలు సూచనలు చేశారు. స్థానిక కలెక్టరేట్ నుంచి జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ కీర్తి చేకూరి, జేసీ వై మేఘా స్వరూప్, మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ మునికూడలి ఘాట్‌ను జాతీయ స్థాయిలో ఆదర్శ గ్రామీణ పుష్కర్ ఘాట్‌గా అభివృద్ధి చేసేందుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలన్నారు. కేవలం పుష్కర ఘాట్ గా కాకుండా ఆధ్యాత్మిక, పర్యాటక, పర్యావరణ పరిరక్షణ అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. శాఖల మధ్య సమన్వయం చేస్తూ జాతీయ స్థాయిలో అధ్యయన అంశంగా రూపుదిద్దాలని ఉప ముఖ్యమంత్రి కలెక్టర్ కు సూచించారు. మునికూడలి గ్రామంలో మురుగునీరు, వర్షపు నీటి నిర్వహణకు సమగ్ర వ్యవస్థను ఏర్పాటు చేయాలని, నదిలోకి మురుగు నీరు చేరకుండా "మ్యాజిక్ డ్రెయిన్" తో ఏకీకృత ప్రణాళికను రూపొందించాలని ఆదేశించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ, మునికూడలి గ్రామంలో ఉన్న సోమేశ్వర స్వామి, వేణుగోపాల స్వామి ఆలయాల ఆధ్యాత్మిక విశిష్టతను దృష్టిలో ఉంచుకొని ఘాట్ అభివృద్ధి చేపడుతున్నట్లు వివరించారు. ఆధ్యాత్మిక కేంద్రం, విశ్రాంతి వసతులు, హారతి వేదికలు, పర్యాటక సదుపాయాలను అభివృద్ధి చేసే అవకాశాలపై ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. పుష్కరాల కు కోరుకొండ ,ముగ్గళ్ల, కాటవరం, కూనవరం, పోలవరం ప్రాంతాలతో పాటు ఉత్తరాంధ్ర, ఏజెన్సీ ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల రాకపోకల నిమిత్తం పార్కింగ్ , హోల్డింగ్ ఏరియాలను గుర్తించి నట్లు తెలిపారు. గోకవరం తొర్రేడు మార్గం కూడా ట్రాఫిక్ నిర్వహణ, పార్కింగ్ సదుపాయాలపై ప్రణాళిక రూపొందిస్తు న్నామన్నారు. అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహిస్తూ, పుష్కర స్నానాల ఏరియాలో నాలుగు అడుగుల నీరు ఉండేలా చర్యలు తీసుకోవడం, పుష్కరాల నాటికి గ్రామంలో మౌలిక సదుపాయాల స్థితిగతులపై సర్వే నిర్వహించి సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. పండ్ల చెట్లతో హరితాభివృద్ధి, బండ్ విస్తరణ, నదీ తీర సుందరీకరణ వంటి అంశాలను కూడా ప్రణాళికలో చేర్చాలని సూచించారు. జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్ , మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా లు మునికూడలి గ్రామాన్ని ఒక ఆధ్యాత్మిక కేంద్రం, కార్పొరేట్ సంస్థలతో నిధులు సమీకరించి అభివృద్ధి చేసి, భవిష్యత్తు లో పర్యటక కేంద్రం గా తీర్చిదిద్దేలా ఉండాలన్నారు. ఈ నెల 18 నుంచి 20వ తేదీ ల మధ్య ఉప ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో మునికూడలి గ్రామానికి సంబంధించిన విజువల్ డాక్యుమెంటేషన్ సిద్ధం చేయాలని పంచాయతీ రాజ్ కమిషనర్ కృష్ణ తేజ్ కోరారు. . ఈ సమావేశంలో పుష్కర్ డిప్యూటీ కలెక్టర్లు, ఇరిగేషన్, పంచాయతీరాజ్, దేవాదాయ, పోలీసు, రెవెన్యూ, ఆర్ అండ్ బి తదితర శాఖల అధికారులు, మునికూడలి ఆలయ అర్చకులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# అద్దెభవనాలు..చిన్నారుల అగచాట్లు






**ఏళ్లుగా నిర్మాణదశలోనే అంగన్‌వాడీ భవనాలు**

**ఏలూరు జూన్ 6 పెన్ పవర్ :** చిన్నారుల ఆలనా పాలనా చూసే అంగన్ వాడీ కేంద్రాలు ఏళ్లతరబడి అసంపూర్తిగా నిలిచిపోయాయి.గత ప్రభుత్వ హయాంలో నాడు–నేడు లో మొదలు పెట్టిన పనులు వివిధ దశలలో ఆగిపాయాయి.కొన్ని చోట్ల ఇతర పనులు చేయాల్సి ఉంది.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా...నిలిచిపోయిన నిర్మాణపనులు ముందుకు జరిగి భవనాలు అందుబాటులోకి రాలేదు.5ఏళ్లుగా భవనాలు ఎండకు ఎండి,వానకు తడిసి శిధిలమౌతున్నాయని స్దానికులు చెబుతున్నారు.ద్వారకా తిరుమల మండలంలోని జంగారెడ్డి ప్రాజెక్టుపరిధిలోని గోపాలపురం సెక్టార్ రాళ్లకుంట గ్రామంలో పినిషింగ్ స్టేజ్‌లో స్లాబ్ వరకు నిర్మాణం జరిగింది.5ఏళ్లు గడచినా నిర్మాణం పూర్తి కాలేదు

**–సౌకర్యాలు లేక అవస్దలు**

ద్వారకా తిరుమల మండలంలోని రాళ్లకుంట,తదితర గ్రామాల్లో అద్దేభవనాల్లో ఉక్కపోత వల్ల చిన్నారులు ఇబ్బందులు పడుతున్నారు.వంటగది,వరండాలు ఉన్న భవనాల్లోచిన్నారులు ఆడుకోవడం కుదరడంలేదు.అద్దె చెల్లించాల్సిన అవసంరం లేని ప్రభుత్వ భవనాల్లో నిర్వహిస్తున్న కేంద్రాలకు ఎల్ఇడి,టీవీ,కరెంట్ స్టౌవ్,కుక్కర్లు ఇవ్వలేదు.పుస్తకాలు పెట్టుకునే ర్యాక్స్ సైతం ఇవ్వకపోవడం వల్ల ఇరుకు గదుల్లో పుస్తకాలు,బొమ్మలు పెట్టుకోవడానికి స్దలంలేక ఇబ్బందులు ఇక్కట్లు తప్పటం లేదు.సొంత భవనాల్లో మౌలిక సదుపాయాలు ఉండటంతో పిల్లల్ని అక్కడికే పంపిస్తామని తల్లి తండ్రులు చెబుతున్నారు.దీనికి తోడు పలుచోట్ల అసంపూర్తి భవనాలు ఆకతాయిలకు అడ్డాగా మారుతున్నాయి.

**రూ.2వేలు అద్దెకు సరిపోవడంలేదు**

–అద్దే భవనాలకు ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో నెలకు రూ.2వేలు,పట్టణాలలో భవనాలకు రూ.6 వేలు చెల్లిస్తోంది.రాళ్లకుంట,సత్తేన గూడెం ప్రాంతాల్లో అద్దేకు దొరికే గదుల కోసం కార్యకర్తల తిరిగి తిరిగి అలసిపోయారు.సత్తేనగూడెం గ్రామంలో ప్రభుత్వ స్దలం ఉన్నప్పటికీ ప్రభుత్వ స్దలంలో కేంద్రాల నిర్మాణం జరగక పోవడంతో అంగన్ వాడీల కేంద్రాలకు తమ చిన్నారులను చేర్చడానికి తల్లి తండ్రులు ఇబ్బందు పడే పరిస్దితితో తల్లి తండ్రులు ఇబ్బందులు ఎదుర్కోంటున్నారు

## 'రానున్న ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి రాష్ట్రంలో ప్రభంజనం సృష్టించడం ఖాయం..!'



**టిడిపి యువ నేత పెందుర్తి అభిరామ్..**

**కోరుకొండ,పెన్ పవర్, జూన్ 6:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజలంతా సుఖ సంతోషాలతో ప్రశాంతమైన జీవితాన్ని గడుపుతున్నారని, అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ సారధ్యంలో ప్రభుత్వం అత్యద్భుతంగా సుపరిపాలన అందిస్తోందని తెలుగుదేశం పార్టీ రాజానగరం నియోజకవర్గ యువ నేత పెందుర్తి అభిరామ్ సంతృప్తి వ్యక్తం చేశారు. శనివారం ఆయన కోరుకొండలో మీడియాతో మాట్లాడుతూ.. త్వరలో జరగనున్న స్థానిక సంస్థలతో పాటుగా.. 2029 అసెంబ్లీ ఎన్నికలలోనూ ఎన్డీఏ కూటమి రాష్ట్రంలో మళ్ళీ ప్రభంజనం సృష్టించడం ఖాయం అని ధీమా వ్యక్తంచేశారు. గత ప్రభుత్వ పాలనలోని విధ్వంసకరమైన వాతావరణశీ, అరాచక పాలనను ప్రజలు ఇప్పుడిప్పుడే మరిచి ప్రశాంత వాతావరణంలో జీవిస్తున్నారన్నారు. ఈ దశలో ప్రజలను మభ్య పెట్టాలని వైసిపి నాయకులు చేస్తున్న బూటకపు ఉద్యమాలకు అర్థం లేదని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను చక్కగా అమలు చేస్తూ.. ప్రజాభిమానాన్ని మరింతగా చురగొంటుందన్నారు. రాజానగరం నియోజకవర్గంలో ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ సారధ్యంలో సి.సి. రోడ్లు, బి.టి.రోడ్లు, డ్రైన్లు, కమ్యూనిటీ భవనాలు శరవేగంగా నిర్మాణం జరిగాయని, అలాగే అభివృద్ధి, సంక్షేమాలను పరుగులు పెట్టిస్తూ ప్రజల అందరి మన్ననలను ఎమ్మెల్యే బలరామకృష్ణ కైవసం చేసుకోవడం హర్షనీయమని అభిరామ్ పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు, అభిమానులకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవలు అందిస్తామని, 'పెందుర్తి సేవా ట్రస్ట్' సారధ్యంలో రానున్న పుష్కరాలలోనూ పలు రకాల సేవా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు అభిరామ్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెందుర్తి అభిమానులు పాల్గొన్నారు.

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# మాదేపల్లిలో మురుగుతో సహజీవనం..రోగాలతో సతమతం







**ఏలూరు జూన్ 6 పెన్ పవర్ :** ఏలూరు మండలం మాదేపల్లి సచివాలయం పరిధిలో పలు వీధుల్లో మురుగు కాలువలు ధ్వంసమై కాలువల్లో మురుగుపేరుకుపొయి పారుదల స్ధంబించిపోయింది.అక్కడి ఇళ్లలో నివాసితులు తీవ్ర దుర్వాసన,దోమలతో ఇబ్బందు ఎదుర్కొంటున్నామని వాపోతున్నారు.పంచాయితీ పక్కవీదిలో ఉన్న అంగన్ వాడీ కేంద్రం వద్ద మురుగు కాలువ ప్లాస్టిక్ వ్యర్ధాలతో నిండి మురుగు ముందుకు కదలండం లేదు.జన సంచారం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ఇలాంటి సమస్య ఎక్కువగా ఉంది.గ్రామ పంచాయితీలో ఉన్న ఫాగింగ్ మిషన్ పైడైపోయి రిపేర్‌కు నోచుకోలేదు.దీంతో గ్రామంలో సాయంత్రమైతే దోమలు ఇళ్లలోకి ప్రవేశించి కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయనిప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు.పారిశుధ్య సిబ్బంది వారాలతరబడి కాలువలు శుభ్రం చేయక పోయినా సచివాలయం సిబ్బంది పట్టించుకోవడం లేదనే విమర్శలు ప్రజల నుండి వినిపిస్తున్నాయి.గ్రామంలోని ఇళ్లకు సరఫరా చేసే వాల్వులు మురికి నీటితో నిండి ఉన్నా వాటిని శుభ్రం చేయకుండా పంపు ఆపరేటర్లు ప్రజలకు నీటిని సరఫరా చేయడంతో తాగునీరు దుర్వాసన,కుళాయిల ద్వారా మలినాలు వస్తున్నాయని మహిళలు పేర్కోంటున్నారు.పర్యవేక్షణ అదికారుల చర్యలు తీసుకుని గ్రామంలో పరిశుభ్రవాతావరణం ఏర్పడేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ఎన్నికల హామీల అమలులో కూటమి ప్రభుత్వం విఫలం






**బాబు వెన్నుపోటుకు రెండేళ్లు కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి విమర్శలు**

**గంగవరం, పెన్ పవర్, జూన్ 6:**ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి నాగులపల్లి ధనలక్ష్మి విమర్శించారు. గంగవరం మండల కేంద్రంలో వైసీపీ మండల కమిటీ అధ్యక్షుడు యెజ్జు వెంకటేశ్వరరావు శనివారం నిర్వహించిన "బాబు వెన్నుపోటుకు రెండేళ్లు" కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా ధనలక్ష్మి మాట్లాడుతూ అధికారంలోకి రావడానికి ప్రజలకు అనేక హామీలు ఇచ్చిన కూటమి ప్రభుత్వం, పాలనలోకి వచ్చిన తర్వాత వాటిని గాలికి వదిలేసిందని ఆరోపించారు. మహిళలు, రైతులు, యువత, విద్యార్థులు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు ఇప్పటికీ అమలు కాలేదని అన్నారు. ప్రజల సంక్షేమాన్ని పక్కనపెట్టి ప్రభుత్వం ప్రచారానికే పరిమితమైందని విమర్శించారు.ప్రజలు ఆశించిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు కాకపోవడంతో రాష్ట్రంలో అసంతృప్తి పెరుగుతోందని ఆమె పేర్కొన్నారు. ఎన్నికల ముందు ఒక మాట, అధికారంలోకి వచ్చిన తర్వాత మరో మాట మాట్లాడటం ప్రజలను మోసం చేయడమేనని అన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాచరణ చేపడుతోందని ధనలక్ష్మి తెలిపారు. గ్రామస్థాయిలో ప్రజలను చైతన్యపరిచి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతామని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని ఆమె అన్నారు.
కార్యక్రమంలో ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి, జడ్పీటీసీ బేబీ రత్నం, వైస్ ఎంపీపీ గంగాదేవి, మండల మహిళా అధ్యక్షురాలు బండారు రామలక్ష్మి, యువజన విభాగ అధ్యక్షుడు ఈపి సతీష్, ఏడుకొండలు రాధాకృష్ణ ప్రభ తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దర్భ గూడెం గ్రామ బిజెపి అధ్యక్షులుగా అలవాల సోమిరెడ్డి



**జీలుగుమిల్లి, పెన్ పవర్, జూన్ 6;** దర్భ గూడెం గ్రామ బిజెపి అధ్యక్షులుగా అలవాల సోమిరెడ్డి ని నియమించినట్లు ఏలూరు జిల్లా బిజెపి కార్యదర్శి చాత్రాతి ప్రసాద్ తెలిపారు. శనివారం జీలుగుమిల్లిలో బిజెపి మండల సమావేశంలో నిర్ణయించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీని గ్రామస్థాయిలో బలోపేతం చేయడానికి కృషి చేయనున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేయాలని నాయకులు కార్యకర్తలకు సూచించారు. దర్భ గూడెం బిజెపి గ్రామ ఉపాధ్యక్షులుగా ఊక సూర్యచంద్రరావు నీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు .ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు కొండపల్లి ప్రసాద్, జీలుగుమిల్లి బిజెపి మండల అధ్యక్షులు గుడ్ల రాంబాబు, కేతిరెడ్డి నెహ్రూ రెడ్డి, బుగ్గల శివ తదితరులు పాల్గొన్నారు.

# సర్ లో టిడిపి సానుభూతి పరుల ఓట్లు పోకుండా జాగ్రత్త పడాలి

క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్చార్జి ల సదస్సులో ఎమ్మెల్యే గోరంట్ల





**రాజమహేంద్రవరం, పెన్ పవర్, జూన్ 6:** ఓటర్ల జాబితాకు సంబంధించి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(సర్) కార్యక్రమాన్ని 100శాతం విజయవంతం చేయాలనీ తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి పిలుపు నిచ్చారు. స్థానిక ప్రియాంక గార్డెన్స్ లో . 'సర్' కార్యక్రమంపై క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్చార్జి లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ జూన్ 15 నుంచి జూలై 14వ తేదీ వరకు జరిగే సర్ లో బూత్ లెవెల్ ఏజంట్స్ (బి ఎల్ ఏ) ప్రతి ఇంటికి తప్పనిసరిగా వెళ్లి ఓటర్ల జాబితాలో టిడిపి సానుభూతి పరుల ఓట్లు పోకుండా జాగ్రత్త వహించాలని, 90శాతం మ్యాపింగ్ దాటాలన్నారు. 2లక్షల 72వేల ఓటర్లతో రూరల్ నియోజకవర్గం రాష్ట్రంలో పెద్ద నియోజక వర్గంగా ఉందని, 267బూత్ లుండగా, 301 కి పెరుగు తున్నాయన్నారు. వలసల ఓట్లు , ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారి ఓట్లు కూడా నమోదయ్యేలా సర్ లో శ్రద్ధ వహించాలన్నారు. కూటమిలో ఉన్న జనసేన, బిజెపి శ్రేణులతో సమన్వయము చేసుకుని సర్ న్ని పక్కాగా విజయవంతం చేయాలన్నారు. మహానాడులో కొంతమూరు క్లస్టర్ మొదటి స్థానంలో నిలిచిందని రూ. 25వేలు, రెండవ స్థానం ధవళేశ్వరానికి రూ. 10 వేల ఇస్తున్నట్లు బహుమతి గోరంట్ల ప్రకటించారు. రెండేళ్లలోనూ రూరల్ నియోజక వర్గంలో రూ. 120 కోట్ల రూపాయల పనులు చేస్తున్నామని, జలజీవన్ మిషన్ నిధులు రూ. 194 కోట్ల ఇచ్చిన హామీలు కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం డి ఎస్ సి ఇస్తే, ఆసత్య ఆరోపణలతో ఉద్యోగాలు రానివాళ్లను రెచ్చగొడుతున్నారని గోరంట్ల ధ్వజమెత్తారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర హెల్త్ వింగ్ ప్రధాన కార్యదర్శి గోరంట్ల రవి రామ్ కిరణ్, నియోజకవర్గ పరిశీలకులు శ్రీనివాస్ యాదవ్, ఎం.పీ.పీ వెలుగుబంటి సత్య ప్రసాద్, ఏఎంసీ చైర్మన్ మార్ని వాసుదేవ్, రాష్ట్ర కార్యదర్శి మజ్జి పద్మావతి, రూరల్ మండల తెదేపా అధ్యక్షులు మత్స్యేటి ప్రసాదు, డైరెక్టర్లు మద్దా మణి, కర్రీ అప్పలస్వామి, అన్నందేవుల చంటి, నున్న కృష్ణ, చెల్లుబోయిన శ్రీనివాస్, క్లస్టర్ ఇంచార్జిలు గంగిన హనుమంతరావు, తలారి మూర్తి, సావాడ శ్రీనివాసరెడ్డి, శీలం గోవిందు, రొంపిచర్ల ఆంటోనీ, ప్రత్తిపాటి రామారావు చౌదరి, పిల్ల తనూజ, గంగిన జాహ్నవి, పత్తి మంగా, గ్రామ పార్టీల అధ్యక్షులు, వార్డు ఇన్చార్జిలు, యూనిట్ ఇన్చార్జులు, బూత్ ఇన్చార్జులు తదితరులు పాల్గొన్నారు.

# జేగురుపాడు పంచాయతీ కార్యదర్శిగా ప్రకాష్



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, జూన్ 6:**కడియం మండలం జేగురుపాడు గ్రామ పంచాయతీ గ్రేడ్-1 పంచాయతి డెవలప్మెంట్ ఆఫీసర్గా పివై ప్రకాష్ ను నియమించారు. పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురం లో గ్రేడ్-2 కార్యదర్శిగా పనిచేస్తూ గ్రేడ్ 1 పదోన్నతిపై జేగురుపాడు లో నియమించారు. ఈ మేరకు కడియం ఎంపిడివో కె. రమేష్కు జాయినింగ్ రిపోర్ట్ ఇచ్చారు. పిడిఓ గా పనిచేసే ఎ. శ్రీనివాసరావు కోరుకొండ మండలం డిప్యూటీ ఎంపిడివో గా పదోన్నతిపై వెళ్లిన సంగతి తెలిసిందే.

# మలేరియా నియంత్రణకు దోమల మందు పిచికారీ

గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు






**గంగవరం, పెన్ పవర్, జూన్ 6:**మలేరియా వ్యాధి నివారణకు చేపడుతున్న ప్రత్యేక చర్యల్లో భాగంగా పోలవరం జిల్లా మలేరియా శాఖ ఆధ్వర్యంలో గంగవరం గ్రామంలోని ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ వసతి గృహం, ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ వసతి గృహంలో శుక్రవారం దోమల మందు పిచికారీ కార్యక్రమం నిర్వహించారు.జిల్లా మలేరియా అధికారి కె. భాస్కరరావు పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, సిబ్బందికి మలేరియా వ్యతిరేక మాసోత్సవం సందర్భంగా ప్రత్యేక అవగాహన కల్పించారు. మలేరియా, డెంగ్యూ వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన అవసరం, నీరు నిల్వ ఉండకుండా చూడాల్సిన చర్యలపై వివరించారు.విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించడంతో పాటు దోమల నివారణ చర్యలను తప్పనిసరిగా అనుసరించాలని సూచించారు. వర్షాకాలం నేపథ్యంలో వ్యాధుల ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టడం ఎంతో ముఖ్యమని అధికారులు తెలిపారు.అధికారులు ఆశ్రమ వసతి గృహాల పరిసరాలను పరిశీలించి అవసరమైన నివారణ చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి కె. భాస్కరరావు, డీసీ చంటిబాబు, ప్రధానోపాధ్యాయురాలు జాన్సీరాణి, ఎస్యూఓ సూరిబాబు, ఎంపీహెచ్ఏ (పురుష), ఆశా కార్యకర్తలు, ఆశ్రమ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# చైతన్య ఆసుపత్రి వద్ద రూ.4.50 లక్షలతో సీసీ డ్రెయిన్ కి శంకుస్థాపన- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



**రాజమహేంద్రవరం పెన్ పవర్, జూన్ 6:** నగరంలో ముంపు సమస్య శాశ్వత పరిష్కారానికి డ్రెయినేజీ వ్యవస్థను బలోపేతం చేస్తూ వరద నీటి నిల్వలను నివారించే చర్యలను వేగవంతం చేస్తున్నామని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. స్థానిక 38వ డివిజన్ పరిధిలోని లలితానగర్ చైతన్య ఆసుపత్రి సమీపంలో రూ.4.50 లక్షల అంచనాతో నిర్మించనున్న సీసీ డ్రెయిన్ నిర్మాణ పనులకు ఆదిరెడ్డి శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసు మాట్లాడుతూ . లలితానగర్ ప్రాంతంలో డ్రైనేజీ నీరు సక్రమంగా వెళ్లక ప్రజలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఈ సీసీ డ్రెయిన్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కంప్యూటర్ విద్యార్థులకు ఉచిత కంటి వైద్య శిబిరం






**రాజమహేంద్రవరం, పెన్ పవర్, జూన్ 6 :**స్థానిక రామకృష్ణ మిషన్ ఆధ్వర్యంలో వేమగిరి పరమ హంస యోగానంద నేత్రాలయం సహకారంతో వివేకానంద ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యూమన్ ఎక్సలన్స్ లో కంప్యూటర్ విద్యార్థుల కు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించినట్లు రామక్రిష్ణ మిషన్ కార్యదర్శి శ్రీమత్ స్వామి పరిజ్ఞేయా నంద జీ మహారాజ్ తెలియచేసారు . ఈ కంటి వైద్య శిబిరం లో పరమహంస యోగానంద నేత్రాలయ ప్రోగ్రాం మేనేజర్ నక్కా చంటి బాబు విద్యార్థులలో వచ్చే కంటి సమస్యలు , తీసుకోవలసిన జాగ్రత్తలు, చరవాణి వినియోగించే సమయం తగ్గించటం గురించి అవగాహన కలిగించారు , ఈ కంటి వైద్య శిబిరం లో సుమారు 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు . అవసరమైన విద్యార్థులకు తగ్గింపు ధరలో కళ్లజోళ్లు ఇవ్వనున్నారు . ఈ కార్యక్రమంలో పరమహంస యోగానంద నేత్రాలయ సిబ్బంది కరీం , మణికంఠ , సునీత ,రాజు పాల్గొన్నారు . రామక్రిష్ణ మిషన్ రాజమండ్రి సహాయ కార్యదర్శి శ్రీమత్ స్వామి సేవనంద జీ మహారాజ్ , వివేకానంద ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యూమన్ ఎక్స్ లన్స్ సిబ్బంది వీర్రాజు , రామచంద్ర రావు , శ్రీనివాస్ , బసవరాజు కుమార్ , ఉదయ్ కిరణ్ పాల్గొన్నారు

# ఖతార్లో నర్సింగ్ ఉద్యోగాల అవకాశాలు

- జూన్ 9, 10 ల్లో ఖతార్ యాజమాన్యంతో ఆన్లైన్ ఇంటర్వ్యూలు
- వి జి డి మురళి

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, జూన్ 6:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభి వృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఖతార్ దేశంలోని దోహా నగరంలో హోంకేర్ నర్స్ ఉద్యోగాల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి వి.డి.జి. మురళి శనివారం తెలిపారు.ఈ నియామక ప్రక్రియలో భాగంగా ఖతార్కు చెందిన యాజమాన్యం ద్వారా నేరుగా ఆన్లైన్ ఇంటర్వ్యూలు జూన్ 9, 10, తేదీలలో నిర్వహించనున్నాయని తెలిపారు. ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా నిర్వహించనున్నదని, అభ్యర్థులకు విదేశీ ఉపాధి అవకాశాన్ని నేరుగా కల్పించనున్నట్లు పేర్కొన్నారు.
ఈ ఉద్యోగాలకు బిఎస్సి నర్సింగ్ లేదా జిఎన్ఎమ్ నర్సింగ్ అర్హతతో పాటు కనీసం 2 సంవత్సరాల పోస్ట్-రిజిస్ట్రేషన్ అనుభవం కలిగిన పురుషులు, మహిళలు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.
అభ్యర్థుల వయస్సు 21 నుండి 40 సంవత్సరాల మధ్య ఉండాలని తెలిపారు.
ఎంపికైన అభ్యర్థులకు నెలకు 5,000 ఖతారీ రియాల్స్ (సుమారు రూ.1,30,000 పైగా) వేతనం లభించనుందని తెలిపారు. అదనంగా పన్ను రహిత వేతనం ,ఉచిత వసతి, వైద్య సదుపాయం, రవాణా, ఉచిత వీసా, విమాన టికెట్ ఖర్చులు యాజమాన్యం భరిస్తుందని వెల్లడించారు. ప్రతి సంవత్సరం 20 రోజుల సెలవు సౌకర్యం కూడా కల్పించబడుతుందన్నారు.
విదేశీ ఉద్యోగ అవకాశాల ద్వారా అభ్యర్థులకు అధిక ఆదాయం, అంతర్జాతీయ అనుభవం, మెరుగైన వృత్తి ప్రగతి , కుటుంబ ఆర్థికాభివృద్ధికి అవకాశం లభిస్తుందని తెలిపారు.నర్సింగ్ రంగంలో అనుభవం కలిగిన యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు పాస్పోర్ట్, అనుభవ ధ్రువపత్రాలు, విద్యార్హత పత్రాలు, గుడ్ స్టాండింగ్ సర్టిఫికేట్ , గ్రాడ్యుయేషన్ అటెస్టేషన్ సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. డేటాఫ్లో , ప్రోమెట్రిక్ పరీక్షలు తప్పనిసరిగా ఉండనున్నట్లు తెలిపారు.ఆసక్తి గల అభ్యర్థులు 08-06-2026 లోపు నైపుణ్యం పోర్టల్ ద్వారా నమోదు చేసుకొని తమ రిజ్యూమ్ను ఏ పి ఎస్ ఎస్ డి సి కు పంపించాలని సూచించారు.మరిన్ని వివరాలకు:
9988853335, 8712655686, 8790118349, 8790117279 సంప్రదించాలని ఆయన కోరారు.

# మహిళా రక్షణ, హక్కులపై అవగాహన కార్యక్రమం, భారీ ర్యాలీ ..





**అడ్డతీగల, పెన్ పవర్, జూన్ 06:**మండల కేంద్రమైన అడ్డతీగలలో మహిళా భద్రత, వారి హక్కుల పట్ల అవగాహన కల్పించే ఉద్దేశంతో శనివారం భారీ ర్యాలీని నిర్వహించారు. స్థానిక పోలీస్ శాఖ మరియు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అడ్డతీగల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం. గజేంద్ర కుమార్, సబ్ ఇన్‌స్పెక్టర్ బి.వినోద్ మరియు అడ్డతీగల చైల్డ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ (సీడీపీఓ) క్రాంతి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ,సాగిన ఈ ప్రదర్శనలో మహిళా రక్షణకు సంబంధించిన నినాదాలు చేస్తూ ప్లకార్డులతో అవగాహన కల్పించారు.

ఈ ర్యాలీలో సుమారు 50 మందికి పైగా అంగన్‌వాడీ టీచర్లు, మహిళా పోలీసులు, సచివాలయ సిబ్బంది మరియు స్థానిక మహిళలు అత్యంత ఉత్సాహంగా పాల్గొన్నారు. ర్యాలీ ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీఐ ఎం. గజేంద్ర కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మహిళా భద్రత అనేది అత్యంత కీలకమైన అంశమని, ప్రతి మహిళా తమకు ఉన్న చట్టపరమైన హక్కుల గురించి కనీస అవగాహన కలిగి ఉండాలని పిలుపునిచ్చారు.

మహిళల రక్షణ కోసం మరియు వారి సాధికారత కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ రకాల చట్టాలు, హెల్ప్‌లైన్ నంబర్లు మరియు ప్రభుత్వం చేస్తున్న నిరంతర కృషిని సీఐ ఈ సందర్భంగా వివరించారు. మహిళలకు ఎలాంటి కష్టం వచ్చినా, వేధింపులు ఎదురైనా అధైర్యపడకుండా తక్షణమే పోలీసులను ఆశ్రయించాలని, అడ్డతీగల పోలీస్ శాఖ ఎల్లప్పుడూ మహిళల రక్షణకు అండగా ఉంటుందని సీఐ గజేంద్ర కుమార్ భరోసా ఇచ్చారు, అనంతరం మానవహారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది, ఐసిడిఎస్ సిబ్బంది మరియు గ్రామ ప్రముఖులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అముదాలబండలో సబ్ రేషన్ డిపో ఏర్పాటుకు హామీ

- సివిల్ సప్లైస్ జిల్లా అధికారిని కలిసి వినతిపత్రం అందజేసిన కూటమి నాయకులు



**గంగవరం, పెన్ పవర్, జూన్ 6:**గంగవరం మండలం అముదాలబంద గ్రామంలో సబ్ రేషన్ డిపో ఏర్పాటు చేయాలని కూటమి నాయకులు సివిల్ సప్లైస్ జిల్లా అధికారి విజయ్ భాస్కర్‌ను కోరారు. శనివారం కొత్తాడ గ్రామంలోని రేషన్ డిపోను తనిఖీ చేయడానికి వచ్చిన జిల్లా అధికారిని కలిసి గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. అలాగే మండలంలోని పలు గ్రామాల్లో రేషన్ డిపో లేక వృద్ధులు, మహిళలు, దివ్యాంగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నాయకులు తెలిపారు. గ్రామంలోనే సబ్ రేషన్ డిపో ఏర్పాటు చేస్తే ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని కోరారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు పల్లాల వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి కనిగిరి సుభాష్, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు కుంజం సిద్ధు, మాజీ సర్పంచ్ కారం పరమేష్ దొర, గ్రామ అధ్యక్షుడు కారం ప్రసాద్ దొర, బూత్ ఇన్‌చార్జి కారం రాజ్‌కుమార్ దొరతో పాటు గ్రామస్థులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## సీనియర్ ఫోటోగ్రాఫర్ వెంకటేశ్వరరావు మృతి..



**అడ్డతీగల ,పెన్ పవర్, జూన్ 06:** అడ్డతీగల లో గత 4 నుండి 5 దశాబ్దాల మధ్య ఫోటోగ్రాఫర్ గా ఏజెన్సీ ప్రాంతంలో ప్రతి ఒక్కరికి సుపరిచితుడుగా, ప్రతి ఒక్కరి మన్నన లు పొందిన ఫోటో స్టూడియో వెంకటేశ్వరరావు శుక్రవారం రాత్రి ఆకస్మికంగా మృతి చెందారు. ఈయన మృతి పట్ల ఏజెన్సీ ఫోటో స్టూడియో యూనియన్ ప్రగాఢ సంతాపం తెలియజేశారు. ఈ ప్రాంతంలో నాలుగు దశాబ్దాల పైబడి ఆయనతో వారికి ఉన్న పరిచయాలను పరిచయస్తులు నెమరు వేస్తున్నారు. గ్రామస్తులు ఆయనకు నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# అంగుళూరులో గ్యాస్ అక్రమ నిలవలను దాడి.

### పలు గ్యాస్ సిలిండర్లు స్వాధీనం చేసుకున్న విజిలెన్స్ అధికారులు



**గోకవరం /దేవి పట్నం పెన్ పవర్ మార్చి 15 :**-ఏజెన్సీ ప్రాంతమైన దేవీపట్నం అక్రమ గ్యాస్ సిలిండర్లు విక్రయాలకు అడ్డగా మారింది అక్రమ వ్యాపారులు దొంగ మార్గంలో రీఫిలింగ్ చేస్తూ గిరిజన ప్రజలను అడ్డంగా దోచుకుంటున్నారు విషయం తెలిసిన విజిలెన్స్ అధికారులు దాడి చేసి భారీగా గ్యాస్ సిలిండర్లను ఈ అక్రమ వ్యాపారానికి పాల్పడుతున్న వ్యక్తులను దీనికి సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. దేవిపట్నం మండలం లో పూడిపల్లి పంచాయితీ అంగుళూరు గ్రామంలో గ్యాస్ అక్రమ విక్రయాలకు అడ్డాగా మారింది. నిత్యం పదుల సంఖ్యలో సిలిండర్లు వ్యాపారం జోరుగా సాగుతోంది. పక్కా సమాచారంతో విజిలెన్స్ ఎస్పి రామ్ కుమార్ ఆదేశాల మేరకు విశ్వసనీయ సమాచారంతో విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్ అధికారులు శనివారం అక్రమ గ్యాస్ రీ ఫిల్లింగ్ చేస్తున్నా ఇంటి ( గౌడౌన్ ) పై ఆకస్మికంగా దాడి చేశారు. ఈ దాడిలో అంగుళూరు గ్రామానికి చెందిన అప్పన్నబాబు నుంచి సిలిండర్లు స్వాధీనం చేసుకున్నారు. ఎటువంటి లైసెన్స్ లేకుండా అక్రమ నిల్వలు ఉంచి గ్యాస్‌ను రీఫిల్లింగ్ చేస్తూ అధిక మొత్తంలో వసూళ్లకు పాల్పడుతున్నారు. డొమెస్టిక్ సిలిండర్ నుంచి వాణిజ్య సిలిండర్లకు గ్యాస్ రీఫిల్లింగ్ చేసేందుకు అవసరమైన ఒక మోటారు , ఒక వెయింగ్ మిషన్ కూడా అక్రమార్కులు ఉపయోగిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. యంత్రపరికరాలను కూడా అధికారులు పట్టుకున్నారు. అక్రమ గ్యాస్ సిలిండర్లు వ్యాపారం ఎన్నో రోజులుగా ఒక కుటీర పరిశ్రమలా నిర్వహిస్తూ నెలనెలా వేలాది రూపాయలు ఆర్జిస్తున్నారు. ఇరాన్ యుద్ధం నేపథ్యంలో అక్రమ సిలిండర్లు వ్యాపారంపై అధికారులు ప్రత్యేక నిఘాపెట్టడంతో ఈ తనిఖీల్లో విస్తుపోయే నిజాలు బయటపడడంతో అధికారులు కంగుతిన్నారు. ఈనేపథ్యంలో పక్కా సమాచారంతో షాప్ పై దాడి చేశారు. ఎస్ఐ షరీఫ్ తన సిబ్బందితో గ్రామానికి చేరుకొని పరిస్థితిని పర్యవేక్షించారు. ఎట్టకేలకు అక్రమ గోడౌన్ వ్యవహారం బయటపడడం మండలంలో చర్చనీయాంశమైంది. ఈ తనిఖీల్లో విజిలెన్స్ ఇన్స్పెక్టర్ టి నాగ వెంకటరాజు, విజిలెన్స్ ఏజీ లక్ష్మీనారాయణ,ఆర్ ఐ బులక్ష్మి,వీఆర్వో సాలీమ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

**బ్లాకులో రూ.2500 అమ్మకం:--**

యుద్ధం నేపథ్యంలో సిలిండర్ ధరలు ఒక్కసారిగా ఆకాశాన్నంటాయి. గతంలో ఇంటి అవసరాల సిలిండర్ బ్లాకులో రూ.1200 ఉండేది. ఇప్పుడు అదే సిలిండర్ సుమారు రూ.2500 వరకు పెంచి అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు. గత కొంతకాలంగా ఒక దేవపట్నంలోనే కాకుండా గోకవరం పరిసర ప్రాంతాలను కూడా ఈ అక్రమ గ్యాస్ సిలిండర్ల దండ భారీగానే నడిచినట్లు పుకార్లు వినిపిస్తున్నాయి. కస్టమర్లకు గ్యాస్ కావాలంటే ఓటిపి అంటూ ఫోన్ అంటూ సవాలక్ష కారణాలు చెప్పి ముప్పు తిప్పలు పెడుతున్న ఏజెన్సీ నిర్వాహకులు బ్లాక్ లో ఏ విధమైన అనుమతులు లేకుండా విక్రయించడం చూస్తుంటే అధికారులు చిత్త శుద్ధిని ప్రశ్నిస్తున్నారు. ఎప్పటికైనా గోకవరం కోరుకొండ ప్రాంతాల్లో కూడా ఆకస్మిక తనిఖీలు నిర్వహించి షాపులలో హోటల్లో గ్యాస్లు ఏ విధంగా వస్తున్నాయో వెలికి తీయాల్సిన బాధ్యత విజిలెన్స్ అధికారులపై ఉందని పలువురు కోరుతున్నారు.


02

ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో

శుభాకాంక్షలు యాడ్స్

కేవలం

యాడ్ 300/-

'పోస్టుకార్డు సైజు '

'పో. 12 సెం.మీ, వె.16 సెం.మీ'

'మరిన్ని వివరాలకు సంప్రదించండి '

93948 55244

షరతులు వర్తిస్తాయి


# ఇలాగైతే రోగాలు రావా..?



**ఏలూరు జూన్ 6 పెన్ పవర్ :**గ్రామాల్లో పారిశుధ్య చర్యలు చేపటిటవ్ట స్వఛ్ఛాంధ్రగా మార్చాలన్న రాష్ట్రప్రభుత్వం ఆదేశాలు బేఖాతరు చేస్తున్నారు.ఏలూరు మండలం మాదేపల్లి గ్రామంలో పరిశుభ్రత నానాటికీ క్షీణించి దోమలు వ్యాప్తి చెంది ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు.పట్టించుకోవాల్సి పంచాయితీ సిబ్బంది నామమాత్రంగా విధులు నిర్వహించడంతో ప్రజలు అవస్తలు పడుతున్నారు.గ్రామ పంచాయితీ కార్యాలయం పక్కవీధిలో పశువుల నీటి తొట్టేను నింపడానికి వాటర్ ప్లాంట్ నుండి నీటి తోట్టేకు పైపులైన్ వేశారు.దానికి అమర్చిన పైపులు నుండి నీరు లైకై తొట్లే చుట్టూ అపరిశుభ్రవాతావరణం నెలకొని మురుగు నీరు రోడ్లపై ప్రవహిస్తోన్నా పంచాయితీ కార్యదర్శి అటువైపుగా కన్నెత్తి చూడడం లేదని ప్రజలు నుండి ఆరోపణలు వినిపిస్తున్నాయి.గ్రామంలోని సచివాలయానికి సమీపంలోని 83,84 నెంబర్ అంగన్‌వాడీ కేంద్రాలు నిర్వహిస్తున్న సెంటర్‌లో మురుగుకాల్వల్లో ప్లాస్టిక్ వ్యర్ధాలు పేరుకుపోయి డ్రైన్‌లో మురుగు పారక అపరిశుభ్రవాతావరణాన్ని తలపిస్తోంది.అంగన్ వాడి నిర్వాహకులు పంచాయితీ కార్యదర్శికి విన్నవించినా చర్యలు తీసుకోవడం లేదని వాపోతున్నారు. గ్రామంలో ఎక్కడా అపరిశుభ్రత చోటు చేసుకున్న ప్రాంతాల్లో కనీసం బ్లీచింగ్ కూడా వెదజల్లడం లేదని,సంభందిత పర్యవేక్షణాధికారులు చర్యలు తీసుకుని గ్రామంలో అపరిశుభ్రవాతావరణం లేకుండా పారిశుధ్య కార్యక్రమాలను పర్యవేక్షించి గ్రామంలో రోగాలు ప్రబల కుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.ఈ విషయమై సంభందిత సచివాలయం కార్యదర్శి సాయిదుర్గ దృష్టికి తీసుకు వెళ్లడానికి రెండు సార్లు చెరవాణిలో ప్రయత్నించినా ఆమె అందుబాటులోకి రాలేదు

# అంగన్‌వాడీ చిన్నారులకు ఘనంగా గ్రాడ్యుయేషన్ డే నిర్వహణ

### పిల్లల విద్యాభివృద్ధికి అంగన్‌వాడీ కేంద్రాలు బలమైన పునాది: సీడీపీఓ వి. సుచరిత ఆదిలక్ష్మి



**గంగవరం, పెన్ పవర్ జూన్ 6:**గంగవరం ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని గంగవరం సెక్టార్‌లో కొమరవరం గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో ఆటపాటల ద్వారా ప్రాథమిక విద్యను పూర్తిచేసుకుని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చేరేందుకు సిద్ధమవుతున్న చిన్నారులకు శనివారం ఘనంగా గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని గంగవరం సీడీపీఓ వి. సుచరిత ఆదిలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రంలో విద్యాభ్యాసాన్ని విజయవంతంగా పూర్తిచేసుకుని ఉత్తీర్ణత ధ్రువపత్రాలు పొందిన చిన్నారులకు ప్రత్యేక వస్త్రధారణతో సత్కారం చేసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా సీడీపీఓ మాట్లాడుతూ, అంగన్‌వాడీ కేంద్రాలు పిల్లల భవిష్యత్ విద్యకు బలమైన పునాదిని వేస్తాయని అన్నారు. ఇన్నాళ్లు సాధారణ దుస్తుల్లో కనిపించిన చిన్నారులు గ్రాడ్యుయేషన్ దుస్తుల్లో కనిపించడం ఎంతో ఆనందాన్ని కలిగించిందన్నారు. ఈ కార్యక్రమం పిల్లలకు, వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మధుర జ్ఞాపకంగా నిలిచిపోతుందని, ఇది ఒక పండుగ వాతావరణాన్ని తలపించే సంతోషకరమైన రోజని పేర్కొన్నారు.పిల్లల ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహించడం ద్వారా ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు ప్రేరణ లభిస్తుందని తెలిపారు. చిన్నారుల విద్యాభివృద్ధికి సహకరించిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను అభినందించారు.కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ కె. కుమారి, అంగన్‌వాడీ కార్యకర్త సి.హెచ్. రామాయమ్మ, అక్కమ్మ, చిన్నారులు, వారి తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సహకార సంస్థ ద్వారా నాణ్యమైన సరుకుల పంపిణీ చేయాలి

### తంటికొండలో నూతన చౌక ధరల దుకాణం ప్రారంభించిన ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి





**గంగవరం /రాజవొమ్మంగి, పెన్ పవర్, జూన్ 6 :**గిరిజన సహకార సంస్థ (జీసీసీ) ద్వారా పంపిణీ చేసే నిత్యావసర సరుకులు నాణ్యతతో, పారదర్శకంగా లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్, ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అధికారులకు సూచించారు.

రాజవొమ్మంగి మండలం తంటికొండ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన నిత్యావసర సరుకుల విక్రయశాలను శనివారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆమె, కూటమి ప్రభుత్వం ఆహార భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. గతంలో మాదిరిగానే రేషన్ డిపోల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో నిత్యావసర సరుకుల పంపిణీ సక్రమంగా జరిగేలా చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు.గిరిజన సహకార సంస్థ ద్వారా సరఫరా చేసే అన్ని రకాల సరుకులు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని, లబ్ధిదారులకు సకాలంలో అందేలా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. వేలిముద్రలు పడని పరిస్థితుల్లో కూడా ప్రభుత్వ నిబంధనల మేరకు అర్హులకు సరుకులు అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వృద్ధులు, వికలాంగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు.మండలంలోని చీడిపాలెం, చిన్నయ్యపాలెం, గొబ్బిలమడుగు, కరుదేవుపాలెం, కె. మర్రిపాలెం, కె. వెలగలపాలెం, నెల్లిమెట్ల కాలనీ, రాజవొమ్మంగి-3 గ్రామాల్లో కూడా నూతన నిత్యావసర సరుకుల విక్రయశాలలను కూటమి నాయకులు, రెవెన్యూ మరియు జీసీసీ శాఖల ఆధ్వర్యంలో ప్రారంభించారు.కార్యక్రమంలో ఏపీఐఐసీ డైరెక్టర్, మండల పార్టీ అధ్యక్షుడు గొల్లపూడి పెద్దిరాజు, సొసైటీ చైర్మన్ ముప్పన కేశవ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి వాసంశెట్టి గంగాధర్, పార్టీ నాయకులు గణజాల తాతారావు, ముప్పన సావిత్రి, సుబ్బలక్ష్మి, వూట చిన్నబాబు, బారంగి అనుదీప్, తహసీల్దార్ స్వామి, గ్రామ రెవెన్యూ అధికారులు ములవాడ భారతి, కనిగిరి ద్రాక్ష తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు తరాలుగా సాగు చేస్తున్న భూములు తమకే కేటాయించాలి





**పురుగుమందు డబ్బాలతో రైతుల ఆందోళన**

**తాడేపల్లిగూడెం. పెన్ పవర్ , జూన్ 06:**గోపాలస్వామి దేవస్థానానికి చెందిన వ్యవసాయ భూములను గత నాలుగు తరాలుగా సాగు చేస్తున్న తమకే యథావిధిగా కౌలుకు కేటాయించాలని దొంతవరం, రావులపర్రు గ్రామాల రైతులు డిమాండ్ చేశారు. తమకు న్యాయం చేయాలని కోరుతూ పురుగుమందు డబ్బాలతో ఆందోళన చేపట్టారు.

రైతుల కథనం ప్రకారం, సుమారు వందేళ్లుగా ఈ భూములను సాగు చేస్తూ దేవస్థానానికి సకాలంలో మగతాలు చెల్లిస్తున్నామని తెలిపారు. పంట పండినా, పండకపోయినా ఎలాంటి బకాయిలు లేకుండా విధిగా చెల్లింపులు చేస్తూ భూములను కాపాడుకుంటూ వచ్చామని పేర్కొన్నారు.

గతంలో ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి కౌలు ప్రక్రియ నిర్వహించినప్పుడు, ఇప్పటికే సాగు చేస్తున్న రైతులకే భూములను కేటాయించే సంప్రదాయం ఉండేదని చెప్పారు. ప్రస్తుతం 2026–29 కౌలు కాలానికి సంబంధించి కొందరు ధనవంతులు, దళారులు భూములను దక్కించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఈ భూములపైనే ఆధారపడి సుమారు 60 రైతు కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయని, భూములు కోల్పోతే తమ కుటుంబాలు ఉపాధి లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగు తరాలుగా భూమిని నమ్ముకుని బతుకుతున్న తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు. రైతుల ఆందోళనతో సంఘటన స్థలానికి చేరుకున్న దేవస్థానం, రెవెన్యూ అధికారులు రైతులతో చర్చలు జరిపి వారి సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. పూర్వం నుంచి సాగు చేస్తున్న రైతులకే ప్రాధాన్యత కల్పించాలని రైతులు కోరుతున్నారు.

## ఏపీఏఐఎంఎస్ యాఫ్ ని రైతులు తప్పనిసరిగా వినియోగించుకోవాలి-ఏఓ రుచిత



**తాళ్ళపూడి, పెన్ పవర్, జూన్ 6:**రైతులు ఏపీఏఐఎంఎస్ యాప్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవటం ద్వారా తాము సాగు చేసే పంటల వివరములు, స్వీయ పంట నమోదు, పథకాల వివరములు, చీడ పీడలపై సలహాలు, సూచనలు, వాతావరణ సమాచారం, పంటల కనీస మద్దతు ధర వివరములు మొదలైనవి మొబైల్ లోనే తెలుసుకునే అవకాశం ఉన్నందున, రైతులంతా ఈ యాప్ లో తమ ఆధార్ నంబరుతో రిజిస్ట్రేషన్ చేసుకోవలసిందిగా వ్యవసాయ అధికారిణి రుచిత తెలియజేశారు. అలాగే ఖరీఫ్ సీజన్ లో రైతులకు ఎరువులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా తాము సాగు చేసే పంటలకు, సాగు చేసే విస్తీర్ణానికి సిఫార్సు చేసిన మోతాదులో ఎరువులను 2–3 దఫాలలో ఏపీఏఐఎంఎస్ పోర్టల్ ద్వారా అందజేయటం జరుగుతుందని అన్నారు. కనుక ప్రతీ రైతుకు పారదర్శకంగా ఎరువులు అందజేయిటకు, వ్యవసాయేతర అవసరాలకు యూరియా వాడకం జరగకుండా అరికట్టడానికి ఈ పోర్టల్ ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుంది అని, రైతులు ఎరువుల కొరకు ఆందోళన చెంది ముందస్తు కొనుగోలు కొరకు ఎరువుల దుకాణాలకు వెళ్ల వలసిన అవసరం లేదని, ఎరువుల సరఫరా సమృద్ధిగా ఉంది చెప్పారు. ఈ యాప్ గురించి ఆర్.ఎస్.కే సిబ్బంది గ్రామాలలో రైతులకు అవగాహన కల్పించడం జరుగుతోంది కనుక రైతులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవలసిందిగా కోరుతున్నామని తెలిపారు.

## ప్రారంభమైన సార్వ సాగు పనులు



**తాళ్ళపూడి, పెన్ పవర్, జూన్ 6:**తాళ్లపూడి మండలంలో సార్వా సాగు పనులు ప్రారంభమయ్యాయి. ఇటీవల వర్షాలు కురవడంతో ఎండిన చేలల్లో కొద్దిగా నీరు చేరింది. దీంతో ముందస్తు చర్యలుగా దుక్కులు దున్నే పని ప్రారంభించారు. ప్రతీ ఏటా దాళ్వా సాగు ముందుగా ముగియడంతో పనులు ప్రారంబించేందుకు రైతులకు వెసులుబాటు కలిగేది. అయితే గత దాళ్వా సాగు అలస్యంగా ప్రారంభం కావడం, ముందుగా నాట్లు వేసిన చేలల్లో పంట చేతికి వచ్చింది. ఆలస్యంగా ఊడ్చిన చేలు ఇటీవలే కోతలు కోయడం వాతావరణ మార్పులతో వర్షాలు పడటంతో పంట చేతికి రావడం ఆలస్యమైంది. దీంతో సార్వా సాగు ఆలస్యంగా ప్రారంభిందామనుకున్న రైతులకు వరుణుడు కరుణించడంతో సాగు పనులు ప్రారంబించారు. మండలంలో గత సార్వాలో 11 వేల ఎకరాల్లో సార్వా సాగు చేశారు. ఇదే అంచనాతో ఈసార్వా సాగుకూడా కొనసాగిస్తారని అధికారులు అంచనాకు వచ్చినట్టు, అందుకు అనుగుణంగా విత్తనాలు సిద్ధం చేశామని మండల వ్యవసాయాధికారిణి రుచిత తెలిపారు. రాబోయే రోజుల్లో వాతావరణ మార్పుల ప్రభావం లేకుండా 150 రోజుల్లో పంట చేతికి వచ్చే పి.ఎల్.ఏ 1100, ఎంటియు 1318, 7029 సంపత్ స్వర్ణ విత్తనాలను సిద్ధం చేశామని ఆమె తెలిపారు.

## భూమి సామర్థ్యాన్ని బట్టి పంటలు వేసుకోవాలి మండల ఏ ఓ రాజరాజేశ్వరి






**గోకవరం పెన్ పవర్ జూన్ 06:--** మన గోకవరం మండలంలో మెట్ట ప్రాంతం అత్యధికంగా ఉన్నందున ఆ ప్రాంతాలలో ఉన్న భూమి సామర్థ్యాన్ని బట్టి ఆయా రకాల వరి వేసుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని గోకవరం మండల వ్యవసాయ అధికారిని రాజరాజేశ్వరి రైతులకు సూచించారు. దీనికి సంబంధించి శనివారం ఆమె మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు.ఖరీఫ్ 2026 లో రైతులు వేసే వరి గోకవరం మెట్ట ప్రాంత సాగులోకి వస్తుంది కాబట్టి నీటి వసతి ఉన్న గ్రామాల్లో జూన్ 4 వ వారం లోపు ఎమ్ టి యు ( మారుటేరు) 1318, స్వర్ణ (7029) వంటి రకాలు విత్తుకోవాలి.జూలై 2 వ వారంలో విత్తుకునే రైతులు ఎమ్ టి యు( మారుటెరు )1318, స్వర్ణ (7029), బి పి టి 5204 వంటి రకాలు వెదజల్లే పద్ధతిలో విత్తు కొన్నట్లు అయితే పంట నారుమడి లో పెరిగే సమయం తగ్గి త్వరగా కోతకు వస్తుంది. లేట్ గా విత్తుకోవాలి అనుకునే రైతులు స్వల్ప కాలిక రకాలు అయ్యిన ఎమ్ టి యు( మారుటెరు ) 1121 , 1293, 1290 వంటి రకాలు విత్తుకోవాలి.మండలం లో సొసైటీ లలో ప్రైవేట్ దుకాణాలు లో విత్తనాలు అందుబాటులో ఉన్నవి. రైతులు మొలక శాతం చూసుకుని సాగుకు అనుకూలంగా ఉన్న రకాలను మాత్రమే సాగు చేసు కోవాలి.సివిల్ సప్లయ్ శాఖ వారి ఆదేశాల ప్రకారం పి ఆర్ సంపద స్వర్ణ , సాధన మొదలగు విత్తనాలు సాగు చేస్తే ధాన్యం కొనుగోలు జరుగదని సిఫార్సు చేసిన వరి రకాలను మాత్రమే సాగుచేసుకోవాలి.రైతులు విధిగా విత్తన శుద్ధి చేసుకోవాలి.ఎల్నినో ప్రభావం తప్పించు కోవడానికి వెదజల్లే పద్ధతి పాటించాలి. నీటి వసతి లేని వారు వర్షాధార పంటలు అయ్యిన అపరాలు సాగుకు వెళ్లాలి అని మండల రైతులు వ్యవసాయ సలహా అధికారులు సూచనలు పాటించి లాభసాటి వ్యవసాయాలు చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారిని రాజరాజేశ్వరి రైతులను విజ్ఞప్తి చేశారు.

## వైసిపి రాష్ట్ర ప్రచారవిభాగం ప్రధాన కార్యదర్శిగా రామరాజు



**ఏలూరు జూన్ 6 పెన్ పవర్ :** వైసిపి రాష్ట్ర ప్రచారవిభాగం ప్రధాన కార్యదర్శిగా రామరాజు దెందులూరు నియోజక వర్గానికి చెందిన మోరు రామరాజు నియమితులయ్యారు.మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మెహన్ రెడ్డి ఆదేశాల మేరకు నియామక ఉత్తర్వులు జారీఅయ్యాయి.ఈ సందర్భంగా ఆయన జగన్ మోహన్ రెడ్డి.దెందులూరు మాజీ శాసన సభ్యులు కోఠారు అబ్బయ్య చౌదరికి కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ తన మీద ఉంచిన బాద్యతను సక్రమంగా నిర్వహించి,వైపిపికి పూర్వవైభవం వచ్చేలా తన వంతు కృషి చేస్తానన్నారు.కొల్లేరు ప్రాంతానికి చెందిన ఆయన ముఖ్యంగా కోల్లేరు ప్రజల సమస్యలు పరిష్కారం అయ్యే దిశగా పార్టీ అధిష్టానికి,మాజీ శాసన సభ్యులు అబ్బయ్య చౌదరి సహకారంతో పాటుపడతాన్నారు

## గొలుసు దొంగ అరెస్ట్ రూ 6.70 లక్షల విలువైన చోరీ సొత్తు స్వాధీనం



**రాజమహేంద్రవరం, పెన్ పవర్ జూన్ 6:**రాజానగరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన చైన్ స్నాచింగ్ కేసును పోలీసులు ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేసి, చోరీ సొత్తును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఫిర్యాదుదారు అబ్బిరెడ్డి శ్రీను, తూర్పు గానగూడెం గ్రామానికి చెందిన వ్యక్తి. ఈనెల 2 న రాత్రి తన ఇంటి వద్ద రేకుల షెడ్డులో నిద్రిస్తున్న సమయంలో, తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తి అతని భార్య అబ్బిరెడ్డి సత్యవేణి మెడలో ఉన్న సుమారు 2.5 కాసుల బంగారు మంగళ సూత్రాన్ని లాక్కొని పరారయ్యాడు. ఈ మేరకు రాజానగరం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయింది.జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు, రాజానగరం ఇన్‌స్పెక్టర్ ఎస్. ప్రసన్న వీరయ్య గౌడ్ , ఎస్ఐ వై. మురళీకృష్ణ , క్రైమ్ సిబ్బంది ప్రత్యేక గాలింపు చర్యలు చేపట్టి సమాచారంతో శుక్రవారం రాత్రి కోనసీమ జిల్లా ఐ. పోలవరం మండలం, పాత ఇంజరం గ్రామం, మత్స్య కారుల పేట కు చెందిన ప్రధాన నిందితుడి ఓలేటి మాలచ్చాల రావు మహా (30 సం.) అరెస్టు చేశారు. నిందితుడిపై సుమారు 40 పాత కేసులు నమోదై ఉన్నాయన్నారు.

నిందితుడిని రూరల్ పరిధిలోని కొంతమూరు అండర్‌పాస్ సమీపంలో గోల్డ్ ప్రాపర్టీతో కలిసి అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేశారు. నిందితుడిపై కాకినాడ జిల్లా తొండంగి , రామచంద్రాపురం పోలీస్ స్టేషన్లు తెలంగాణ రాష్ట్రం మల్కాజిగిరి జిల్లా పోచారం ఐటీ కారిడార్ పోలీస్ స్టేషన్ పరిధిలో చైన్ స్నాచింగ్ కేసులు నమోదై ఉన్నాయి. ఈ కేసులో 20.025 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకుని సీజ్ చేయగా, ఇతర కేసులకు సంబంధించిన 20. గ్రాముల బంగారాన్ని కూడా స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు దొంగతనాల ద్వారా సంపాదించిన డబ్బుతో కొనుగోలు చేసిన యమహా మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నారు.

వివిధ కేసుల దర్యాప్తులో నిందితుడు ఇచ్చిన సమాచారం ఆధారంగా మొత్తం రూ. 6,70 లక్షల విలువైన సొత్తు రికవరీ చేశారు.ఈ కేసు దర్యాప్తు రాజానగరం ఇన్‌స్పెక్టర్ ఎస్. ప్రసన్న వీరయ్య గౌడ్ , ఎస్ఐ వై. మురళీకృష్ణ లు నిర్వహించారు. ఈ కేసుకు సంబంధించి ఉత్తర మండలం డిఎస్పి జీవన మీడియా కు వివరాలు తెలిపారు. నిందితుడిని పట్టుకుని, చోరీ సొత్తును రికవరీ చేసిన రాజానగరం పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్, ఎస్ఐ క్రైమ్ సిబ్బందిని జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ అభినందించారు.

## నవచేతన యాప్ వినియోగంపై మండల స్థాయి శిక్షణ తరగతులు..



**అడ్డతీగల, పెన్ పవర్, జూన్06;**అడ్డతీగల ఐసిడియస్ ప్రాజెక్ట్ పరిధిలో 6 సంవత్సరాల లోపు చిన్నారుల్లో ఈ సి డి స్క్రీనింగ్ చేయుటకు, ఏ ఐ సాంకేతికతో రూపొందించిన "నవచేతన" యాప్ పై మండల స్థాయి శిక్షణ కార్యక్రమం సిడిపివో క్రాంతికుమారి ఆధ్వర్యంలో శనివారం ఎల్లవరం జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఆరు సంవత్సరాల చిన్నారుల్లో ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి, సకాలంలో వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం "నవచేతన" యాప్ ను ప్రవేశపెట్టిందని తెలియజేసారు. ఈ యాప్ ద్వారా చిన్నారుల ఎదుగుదల, ఆరోగ్య పరిస్థితులను క్రమం తప్పకుండ పరిశీలించి అవసరమైనా సమయంలో వైద్య సేవలు అందించడం సాధ్యమవుతుందని ఆమె పేర్కొన్నారు.ఈ శిక్షణా కార్యక్రమం తర్వాత ఎర్లీ చైల్డ్ హుడ్ కేర్ డెవలప్మెంట్ స్క్రీనింగ్ పై హౌస్ విజిట్స్ చేసి, ప్రజల్లో అవగాహన కల్పించాలని కార్యకర్తలకు సిడిపిఓ తెలియజేశారు.

పిల్లల్లో 80% మెదడు ఎదుగుదల మొదటి 3 సంవత్సరాలో మరియు 90% వరకు 6 సంవత్సరాలో జరుగుతుందని దానికి అనుగుణంగా చిన్నారుల్లో నైపుణ్యఅభివృద్ధి జరిగే విదంగా, అంగన్వాడీ కేంద్రంలో ఆట పాటలతో కూడిన విద్యను అందిస్తూనే, నవచేతన యాప్ ద్వారా స్క్రీనింగ్ నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో ఐసిడియస్ సూపర్ వైజర్లు బాపనమ్మ, స్వర్ణలత, ఎంఎల్ హెచ్పీ సుజనా, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District, Andhrapradesh -533003 Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com

# మాలలంతా ఐక్యం కావాలి



**జీలుగుమిల్లి, పెన్ పవర్, జూన్ 6;**మాలలంతా ఐక్యంగా ఉండి హక్కులతో పాటు సంక్షేమం, ఉద్యోగ, ఉపాధి కల్పనకు కృషి చేయాలని మాల ల ఐక్యవేదిక ప్రతినిధులు పిలుపునిచ్చారు. శనివారం జీలుగుమిల్లిలో మాలల ఐక్యవేదిక ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండలంలోని 12 గ్రామపంచాయతీల మాల సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు. విడివిడిగా ఉంటే పడిపోతామని కలిసి ఉంటే ఐక్యంగా హక్కులు సాధించుకోవచ్చని పిలుపునిచ్చారు. అంబేద్కర్ ఆశయాలను సాధించుకోవాలని కోరారు. మాల సోదరులంతా ఒక తాటిపైకి వచ్చి సమావేశం నిర్వహించి అంతా ఐక్యంగా ఉంటాము అని పేర్కొనడం శుభపరిణామం అని వేదిక పెద్దలు పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో మాల సోదరులంతా కలిసికట్టుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాల సోదరుల ప్రతినిధులు పొడపాటి దుర్గారావు, కరిపోతూ రాజ్ కుమార్, బొంతు రామకృష్ణ, బొంతు రామారావు, న్యాయవాది జువ్వాల బాబ్జి, మెండెం భాస్కరరావు, వీది వెంకటేశ్వరరావు, తాడేపల్లి వెంకటేశ్వరరావు, గుర్రం రాంబాబు, గుడెల్లి రవి, పైడిమల కృష్ణ, కుమ్మరపల్లి వెంకటేశ్వరరావు, కడిమి రామ్మోహన్ ,బల్ల శ్రీనివాస్, దారా మనోజ్, నక్క శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సన్నద్ధత ఏదీ?

- నిరాశ, నిస్పృహల్లో జనసైనికులు
- ఏదో రూపాల్లో జనాల్లో టీడీపీ, వైసీపీ



**తాళ్లపూడి, పెన్ పవర్, జూన్ 6:**తాళ్లపూడి మండలంలో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి తమ పార్టీలో మండల ఇంచార్జ్ లేని కారణంగా ఎటువంటి సన్నద్ధత లేదని జనసైనికులు వాపోతున్న పరిస్థితి నెలకొంది. కూటమిలో ప్రధాన భాగస్వామి టీడీపీ, ప్రతిపక్ష వైసీపీ ఏదో రూపాల్లో జనాల్లోకి వెళ్లే ప్రయత్నాలు ఇప్పటికే మొదలుపెట్టారు. దీంతో తమ సంగతేంటన్న చందంగా జనసేన పార్టీ శ్రేణులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిరాశ, నిస్పృహలతో అనివార్యంగా కాలాన్ని నెట్టుకొస్తున్నారు. ప్రభుత్వంలో భాగస్వామిగా వున్నామన్న మాటేగానీ స్థానికంగా తామెక్కడఉన్నామో? తమ పాత్ర ఏంటో? అర్థం కావడం లేదని తాళ్లపూడి మండల వాసులు వాపోతున్నారు. ఈ నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధత కూడా సమాధానం దొరకని ప్రశ్నగానే మిగిలిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తాళ్లపూడి మండలంలో 11 పంచాయతీలు ఉండగా వీటిలో అన్నదేవరపేట, తాడిపూడి, పెద్దేవం గ్రామాల పంచాయితీ ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా ఉంటాయంటున్నారు. మండలలో అన్ని పంచాయతీలోను కూటమితో పొత్తులో భాగంగా తమకు ఎన్ని స్థానాలు దక్కుతాయన్న దానిపైనే జనసేనలో టికెట్ ఆశావహుల మదిని తొలిచేస్తున్నప్రశ్న. జనసేనకు మండల ఇన్చార్జి లేకపోవడంతో ఎన్ని స్థానాలు పొందే అవకాశం ఉంటుందోనని జన సైనికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మొత్తం మీద స్థానిక సంస్థల ఎన్నికలకు ఇప్పటికీ సన్నద్ధత లేకపోవడం జనసైనికులను కలవరపెడుతోంది.

# సీలేరు నదిలో మునిగి యువకుడి మృతి.

మరో బాలుడు సురక్షితం



**చింతూరు, పెన్ పవర్ జూన్ 6:**పోలవరం జిల్లా చింతూరు మండలంలోని కల్లేరు కాలనీ సమీపంలోని పిక్నిక్ స్పాట్ వద్ద విషాద ఘటన చోటుచేసుకుంది. సీలేరు నదిలో స్నానం చేస్తుండగా ఓ యువకుడు నీటి ప్రవాహంలో చిక్కుకుని మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. ఏలూరు జిల్లా ఉంగుటూరు మండలం బొమ్మిడి గ్రామానికి చెందిన సబ్బవరపు ఆనంద్ కుటుంబ సభ్యులు, బంధువులతో కలిసి చింతూరు ఏజెన్సీ ప్రాంతంలోని పర్యాటక ప్రాంతాలను సందర్శించేందుకు వచ్చారు. మూడు కుటుంబాలకు చెందిన 13 మంది మూడు కార్లలో ఈ పర్యటనకు వచ్చినట్లు సమాచారం. ఈ క్రమంలో కల్లేరు కాలనీ సమీపంలోని సీలేరు నదిలో కొందరు స్నానాలు చేస్తుండగా, ఆనంద్‌తో పాటు మరో కుటుంబానికి చెందిన ఓ బాలుడు నీటి ప్రవాహంలో చిక్కుకున్నారు. సమీపంలో ఉన్న స్థానిక వ్యక్తి వెంటనే స్పందించి బాలుడిని సురక్షితంగా బయటకు తీసుకురాగా, ఆనంద్ మాత్రం ప్రవాహంలో కొట్టుకుపోయి మృతి చెందినట్లు తెలుస్తోంది. మృతుడు ఆనంద్ ఏలూరు జిల్లా పత్తేపురంలో విద్యుత్ శాఖలో లైన్‌మ్యాన్‌గా పనిచేస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. సమాచారం అందుకున్న చింతూరు పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం చింతూరు ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చింతూరు పోలీసులు తెలిపారు.

# పొల్లూరు వాటర్ ఫాల్స్‌ను టూరిజం హబ్‌గా అభివృద్ధి చేస్తాం





**జిల్లా కలెక్టర్ కె దినేష్ కుమార్**

**చింతూరు, పెన్ పవర్ జూన్ 6:** పొల్లూరు వాటర్ ఫాల్స్ ప్రాంతాన్ని పర్యాటకులను ఆకర్షించేలా టూరిజం హబ్‌గా అభివృద్ధి చేయడానికి తగిన చర్యలు చేపడుతున్నట్లు పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్‌తో పాటు పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్ సురపాటి ప్రశాంత్ కుమార్, చింతూరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి శుభం నొక్వాల్ కలిసి చింతూరు మండలంలోని పొల్లూరు వాటర్ ఫాల్స్, పొల్లూరు హైడ్రో పవర్ ప్రాజెక్టు, డొంకరాయి చెక్ డ్యాం, పికప్ డ్యాం, మోతుగూడెంలోని అరణ్య వెదురు ఉత్పత్తి కేంద్రం, ఎం.టి.డి గ్రామంలోని పాఠశాలను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పొల్లూరు వాటర్ ఫాల్స్‌ను సురక్షితమైన పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. పర్యాటకుల భద్రత దృష్ట్యా ప్రమాదకర ప్రాంతాల్లో ఫెన్సింగ్ ఏర్పాటు చేయడంతో పాటు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. యువత ప్రమాదకర ప్రాంతాల్లో సెల్ఫీలు తీసుకోకుండా నిరంతర నిఘా ఉంచాలని సూచించారు. పొల్లూరు హైడ్రో పవర్ ప్రాజెక్టులో వర్షాకాలంలో విద్యుత్ ఉత్పత్తికి అంతరాయం కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఇంజినీరింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం డొంకరాయి చెక్ డ్యాం, పికప్ డ్యాంలను పరిశీలించి నీటి నిల్వ సామర్థ్యం, గేట్ల పనితీరు, భద్రతా చర్యలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. వరదల సమయంలో దిగువ ప్రాంత ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా నీటి విడుదలపై ముందస్తు సమాచారం అందించాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. మోతుగూడెం గ్రామంలోని అరణ్య వెదురు ఉత్పత్తి కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్, మహిళా సంఘాలు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా మరిన్ని మార్కెట్ అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. వెదురు ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్లో డిమాండ్ పెంచే దిశగా ఐటీడీఏ ఆధ్వర్యంలో చర్యలు తీసుకుంటామని చెప్పారు. అనంతరం ఎం.టి.డి గ్రామంలోని పాఠశాలను పరిశీలించిన కలెక్టర్ దృష్టికి గ్రామస్తులు రహదారి సమస్యను తీసుకురాగా, రోడ్డు సౌకర్యం కల్పించే అంశంపై సంబంధిత అధికారులతో చర్చించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పో. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# వరదలను ఎదుర్కొనేందుకు అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాలి





- జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్

**చింతూరు, పెన్ పవర్, జూన్ 6:** ఈ సంవత్సరం సంభవించే వరదలను సమర్థంగా ఎదుర్కొనేందుకు ప్రతి మండలంలో అధికారులు, సిబ్బందితో ముందస్తు సహాయక చర్యలు చేపడుతున్నట్లు పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ తెలిపారు. వరద సహాయక చర్యలపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్‌తో పాటు పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. ప్రశాంత్ కుమార్, చింతూరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి శుభం నొక్వాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరదలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనేలా మండలాల వారీగా ప్రత్యేక అధికారులను, సిబ్బందిని నియమిస్తున్నట్లు తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో మూడు నెలలకు సరిపడే రేషన్ సామగ్రిని ముందుగానే నిల్వ చేస్తున్నామని చెప్పారు. వరద బాధితుల కోసం పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయడంతో పాటు, అవసరమైతే వెంటనే తరలించేందుకు లాంచీలు, పడవలు, కంట్రీ బోట్లు సిద్ధంగా ఉంచుతున్నామని తెలిపారు. ఇందుకోసం అవసరమైన డీజిల్, ఆయిల్‌ను కూడా ముందుగానే మండలాలకు తరలిస్తున్నట్లు చెప్పారు. గత సంవత్సరం వచ్చిన వరద అనుభవాలను దృష్టిలో పెట్టుకుని గ్రామ, మండల స్థాయిలో ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. భద్రాచలంలో వరద హెచ్చరికలు వెలువడిన వెంటనే ముంపు ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని అధికారులకు సూచించారు. గత ఏడాది వరదల సమయంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలు, ముంపుకు గురైన గ్రామాలు, తరలించిన బాధితులు, పంపిణీ చేసిన బియ్యం, పశువుల తరలింపు, ఏర్పాటు చేసిన పడవలు, లైఫ్ జాకెట్లు, మెడికల్ క్యాంపులు, జనరేటర్లు తదితర వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా చింతూరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి వివరించారు. ముంపు గ్రామాల్లోని బోర్లు, వాటర్ ట్యాంకులు దెబ్బతిన్న చోట మరమ్మతులు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. వరద సహాయక కార్యక్రమాల్లో స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యాన్ని కూడా పెంచాలని సూచించారు. ప్రతి ప్రభుత్వ ఆసుపత్రిలో అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని, మలేరియా నివారణ కోసం స్ప్రేయింగ్ నిర్వహించాలని ఆదేశించారు. ముంపు ప్రాంతాల్లో కమ్యూనికేషన్ సమస్యలు రాకుండా వైర్లెస్ సెట్లు వినియోగించాలని చెప్పారు. ప్రజలకు ఎప్పటికప్పుడు సమాచారం చేరేలా వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేయాలని, వరదల సమయంలో అంగన్‌వాడీ పిల్లలకు పాలు, గుడ్లు వంటి పోషకాహారం పునరావాస కేంద్రాల్లో అందించాలని సూచించారు. తహసీల్దార్లు, ఎంపీడీవోలు సమన్వయంతో 24 గంటలు పనిచేయాలని, అన్ని శాఖల ఇంజినీర్లు, లైన్‌మెన్లు అందుబాటులో ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి పి. అంబేద్కర్, ఎస్‌డీసీ బాలకృష్ణ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామమోహన్ రావు, డీఎంహెచ్‌వో డాక్టర్ పి. సరిత, పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ షేక్ మొహమ్మద్ హుస్సేన్, డీఈవో జి. శ్రీరామ్ మూర్తి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. తల్లి తండ్రులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు

# యోగాంధ్ర-2026ను ప్రజా ఉద్యమంగా విజయవంతం చేయాలి



- అటవీ ప్రాంతాలు, గిరిజన సంక్షేమంపై ప్రత్యేక థీమ్‌తో యోగా కార్యక్రమాలు
- జూన్ 21న రంపచోడవరంలో జిల్లా స్థాయి ప్రధాన యోగా కార్యక్రమం
- జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్

**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, జూన్ 6 :**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర-2026 కార్యక్రమాలను పోలవరం జిల్లాలో విస్తృత ప్రజాభాగస్వామ్యంతో ప్రజా ఉద్యమంగా విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కే దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు.శనివారం ఐటీడీఏ సమావేశ మందిరంలో నిర్వహించిన యోగాంధ్ర ప్రాక్టీస్ సెషన్‌లో పాల్గొన్న కలెక్టర్, జూన్ 7 నుంచి 21వ తేదీ వరకు జిల్లావ్యాప్తంగా యోగాంధ్ర కార్యక్రమాలను మిషన్ మోడ్‌లో నిర్వహించాలని సూచించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం నేపథ్యంలో జిల్లా, మండల, గ్రామ స్థాయిల్లో ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, "అటవీ ప్రాంతాలు, గిరిజన సమాజాలు మరియు సంక్షేమం కోసం యోగా" అనే ప్రత్యేక థీమ్‌తో జిల్లాలో భారీ స్థాయిలో యోగా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. జూన్ 9న మారేడుమిల్లిలో 500 మంది గిరిజనులతో పర్యాటక యోగా కార్యక్రమం, జూన్ 17న మోతుగూడెంలో మరో ప్రత్యేక యోగా కార్యక్రమం, జూన్ 21న రంపచోడవరంలో వెయ్యికి పైగా మందితో జిల్లా స్థాయి ప్రధాన యోగా కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.జిల్లాలోని ప్రభుత్వ శాఖలు, విద్యాసంస్థలు, హాస్టళ్లు, గ్రామ, వార్డు సచివాలయాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రతిరోజూ యోగా సాధన నిర్వహించాలని ఆదేశించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, మహిళా సంఘాల సభ్యులు, ఆశా కార్యకర్తలు, ఉపాధి హామీ కూలీలు, యువజన సంఘాలు, గిరిజనులు, వృద్ధులు, ప్రభుత్వ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొనేలా చర్యలు చేపట్టాలని సూచించారు.కార్యక్రమాల నిర్వహణకు అవసరమైన వేదికలు, తాగునీరు, భద్రత, పార్కింగ్, రవాణా, వసతి, యోగా శిక్షకుల ఏర్పాటు వంటి అంశాలపై సంబంధిత శాఖలకు బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. యోగాంధ్రపై అవగాహన కల్పించేందుకు ర్యాలీలు, వాక్‌థాన్‌లు, సామాజిక మాధ్యమాల ప్రచారం, గ్రామాల్లో చాటింపు కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.ప్రతి మండల కమిటీ రోజువారీ యోగా కార్యక్రమాల వివరాలు, పాల్గొన్న వారి సంఖ్య, ఫోటోలు, నివేదికలను జిల్లా నోడల్ అధికారులకు పంపించాలని సూచించారు. యోగాంధ్ర-2026ను ప్రభుత్వ ప్రాధాన్య కార్యక్రమంగా పరిగణించి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, నిర్లక్ష్యం ప్రదర్శించిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అనంతరం నిర్వహించిన యోగా శిక్షణ కార్యక్రమంలో జిల్లా స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు విండెల కృష్ణారావు, ఫిజికల్ డైరెక్టర్లు కంగల పోతురాజు, కే. తిరుపతిరావు, మంగయమ్మ, వివిధ విద్యాసంస్థల పీఈటీలు, క్రీడా శిక్షకులు, అధికారులు పాల్గొన్నారు. యోగా నిపుణులు యోగాసనాలు, ప్రాణాయామంపై ప్రాయోగిక శిక్షణ అందించి యోగాంధ్ర కార్యక్రమాల విజయవంతానికి అవసరమైన సూచనలు చేశారు.

## కేఎల్ రాహుల్ ఆస్కార్ లెవల్ యాక్టింగ్.. DRS తీసుకోకుండా మోసపోయిన ఆఫ్ఘన్ టీమ్



**హైదరాబాద్ పెన్ పవర్:** న్యూ చండీగఢ్‌లోని ముల్లాన్‌పూర్ పీసీఏ స్టేడియంలో ఇండియా వర్సెస్ ఆఫ్ఘనిస్తాన్ మధ్య జరుగుతున్న ఏకైక టెస్ట్ మ్యాచ్‌లో ఒక ఇంట్రెస్టింగ్ ఘటన చోటు చేసుకుంది. టీమిండియా స్టార్ ప్లేయర్ కేఎల్ రాహుల్ గ్రౌండ్‌లో చూపించిన ఆస్కార్ లెవల్ యాక్టింగ్ ఇప్పుడు క్రికెట్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఆయన చేసిన చిన్న ట్రిక్‌కు ఆఫ్ఘనిస్తాన్ జట్టు సీదా బురిడీ కొట్టి పెద్ద దెబ్బ తిన్నది.

భారత్ ఫస్ట్ ఇన్నింగ్స్ బ్యాటింగ్ చేస్తున్న టైమ్‌లో.. ఆఫ్ఘనిస్తాన్ బౌలర్ వేసిన ఒక బాల్ కేఎల్ రాహుల్ బ్యాట్‌కు తగులుకుంటూ వికెట్ కీపర్ చేతుల్లోకి వెళ్ళింది. బాల్ బ్యాట్‌కు తాకిన (జుఎస్త్రవ) శబ్దం రావడంతో ఆఫ్ఘన్ ఫీల్డర్లంతా అవుట్ అంటూ గట్టిగనే అరిచారు. రివ్యూ (DRS) తీసుకుందామా వద్దా అని ఆఫ్ఘన్ కెప్టెన్, వికెట్ కీపర్ ఆలోచిస్తున్న టైమ్‌లో.. కేఎల్ రాహుల్ ఏమాత్రం టెన్షన్ పడకుండా, మస్తు కూల్‌గా నా బ్యాట్‌కు అస్సలు తాకలేదు అన్నట్టు తల అడ్డంగా ఊపాడు. కేఎల్ రాహుల్ ఇచ్చిన ఆ కాన్ఫిడెంట్ ఎక్స్‌ప్రెషన్ చూసి.. ఆఫ్ఘనిస్తాన్ కెప్టెన్ నిజంగానే బ్యాట్‌కు తగల్లేదు కావొచ్చు అని నమ్మి రివ్యూ తీసుకోకుండా డ్రాప్ అయ్యాడు.

**రీప్లే చూస్తే మైండ్ బ్లాక్:**

కట్ చేస్తే.. ఆ తర్వాత టీవీ స్క్రీన్ పైన రీప్లే వేసి చూపిస్తే ఆఫ్ఘనిస్తాన్ ప్లేయర్ల మైండ్ బ్లాక్ అయిపోయింది. ఎందుకంటే బాల్ పక్కాగా కేఎల్ రాహుల్ బ్యాట్ ఎడ్జ్‌ను తాకుతూనే వెళ్ళింది. ఒకవేళ ఆఫ్ఘన్ గనుక రివ్యూ తీసుకుంటే రాహుల్ అవుట్ అయ్యి పెవిలియన్‌కు చేరేవాడు. కానీ మనోడి ఆస్కార్ లెవెల్ యాక్టింగ్‌ను నమ్మి ఆఫ్ఘన్ టీమ్ ఒక గోల్డెన్ ఛాన్స్‌ను మిస్ చేసుకుంది.

**రాహుల్‌కు ఆస్కార్ ఇవ్వొచ్చన్న మాజీ క్రికెటర్:**

ఈ సీన్ చూసి కామెంట్రీ బాక్స్‌లో ఉన్న మాజీ ఇంగ్లాండ్ స్పిన్నర్ గ్రేమ్ స్వాన్ ఫుల్ ఫిదా అయ్యాడు. ప్రెజర్ టైమ్‌లో కేఎల్ రాహుల్ మెయింటైన్ చేసిన కూల్‌నెస్‌ను మెచ్చుకుంటూ.. రాహుల్ చేసిన యాక్టింగ్‌కు ఆయనకు ఖచ్చితంగా ఒక ఆస్కార్ అవార్డ్ ఇవ్వచ్చు.. పాపం ఆఫ్ఘన్ ప్లేయర్లు ఆయన్ను గుడ్డిగా నమ్మి మోసపోయారు అంటూ నవ్వుకున్నాడు. ఆధునిక క్రికెట్‌లో డీఆర్ఎస్ (DRS) ఎంత ఇంపార్టెంటో.. ప్లేయర్ల బాడీ లాంగ్వేజ్, స్ప్లిట్ సెకండ్ డెసిషన్స్ మ్యాచ్‌ను ఎలా మారుస్తాయో చెప్పడానికి ఈ ఇన్సిడెంట్ ఒక పక్కా ఎగ్జాంపుల్ అని క్రికెట్ ఫ్యాన్స్ సోషల్ మీడియాలో పేర్కొంటున్నారు.

## ఆఫ్ఘన్‌తో టెస్ట్: సెంచరీలతో కదం తొక్కిన గిల్, రాహుల్.. తొలి రోజు భారత్ ఆధిపత్యం

- భారత్-ఆఫ్ఘనిస్థాన్ ఏకైక టెస్టు
- టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న టీమిండియా
- మొదటి రోజు ఆట చివరికి టీమిండియా తొలి ఇన్నింగ్స్ స్కోరు 368/3
- కేఎల్ రాహుల్ 100 అవుట్... సెంచరీ చేసి క్రీజులో ఉన్న గిల్
- అర్ధసెంచరీతో ఆకట్టుకున్న పంత్
- వికెట్ల కోసం చెమటోడ్చిన ఆఫ్ఘన్ బౌలర్లు



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆఫ్ఘనిస్థాన్‌తో జరుగుతున్న ఏకైక టెస్ట్ మ్యాచ్‌లో టీమిండియా తొలి రోజు పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (103 నాటౌట్), సీనియర్ బ్యాటర్ కేఎల్ రాహుల్ (100) అద్భుతమైన సెంచరీలతో కదం తొక్కగా, యువ ఆటగాడు సాయి సుదర్శన్ (81), రిషభ్ పంత్ (50 నాటౌట్) అర్ధశతకాలతో రాణించారు. దీంతో, శనివారం తొలి రోజు ఆట ముగిసే సమయానికి భారత్ తొలి ఇన్నింగ్స్ లో కేవలం 3 వికెట్లు మాత్రమే కోల్పోయి 368 పరుగుల భారీ స్కోరుతో పటిష్ఠ స్థితిలో నిలిచింది. మొహాలీలోని మహారాజా యాదవీంద్ర సింగ్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో ప్రారంభమైన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ మరో ఆలోచన లేకుండా బ్యాటింగ్ ఎంచుకున్నాడు. సుదీర్ఘమైన టీ20 సీజన్ తర్వాత టెస్ట్ క్రికెట్‌కు భారత బ్యాటర్లు ఎలా అలవాటు పడతారన్న ప్రశ్నకు వారు తమ బ్యాట్లతోనే సమాధానమిచ్చారు. ఓపెనర్ యశస్వి జైస్వాల్ (24) తక్కువ స్కోరుకే వెనుదిరిగినా, తర్వాత వచ్చిన బ్యాటర్లు ఆఫ్ఘన్ బౌలర్లకు ఎలాంటి అవకాశం ఇవ్వలేదు.

రెండో వికెట్‌కు క్రీజులో నిలిచిన కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్ ఇన్నింగ్స్‌ను చక్కదిద్దారు. వీరిద్దరూ ఆఫ్ఘన్ బౌలర్లను సమర్థవంతంగా ఎదుర్కొంటూ స్కోరు బోర్డును ముందుకు నడిపించారు. ఈ క్రమంలో సుదర్శన్ 81 పరుగుల వద్ద ఔటవగా, వీరిద్దరి మధ్య రెండో వికెట్‌కు 139 పరుగుల కీలక భాగస్వామ్యం నమోదైంది. ఆ తర్వాత కెప్టెన్ గిల్‌తో జతకట్టిన రాహుల్, తన క్లాస్ ఆటతీరుతో ఆకట్టుకుంటూ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. అయితే, శతకం సాధించిన మరుసటి బంతికే 100 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద రాహుల్ పెవిలియన్ చేరాడు.

అనంతరం క్రీజులోకి వచ్చిన వికెట్ కీపర్ రిషభ్ పంత్‌తో కలిసి కెప్టెన్ గిల్ ఇన్నింగ్స్ కొనసాగించాడు. పంత్ తనదైన శైలిలో దూకుడుగా ఆడగా, గిల్ ఎంతో బాధ్యతాయుతమైన కెప్టెన్ ఇన్నింగ్స్‌తో ఆకట్టుకుంటూ శతకాన్ని పూర్తి చేసుకున్నాడు. వీరిద్దరూ అజేయంగా నాలుగో వికెట్‌కు 121 పరుగులు జోడించి

తొలి రోజు ఆటను ముగించారు. గిల్ (103 బ్యాటింగ్), పంత్ (50 బ్యాటింగ్) క్రీజులో ఉన్నారు. మరోవైపు, ఆఫ్ఘనిస్థాన్ బౌలర్లు రోజంతా తీవ్రంగా శ్రమించారు. ముఖ్యంగా పేసర్లు తొలి రెండు సెషన్లలో భారత బ్యాటర్లను కొంతవరకు కట్టడి చేసే ప్రయత్నం చేసినా, చివరి సెషన్‌లో పూర్తిగా తేలిపోయారు. సలీం సఫీ రెండు వికెట్లు తీయగా, జియావుర్ రహ్మాన్ షరీఫీకి ఒక వికెట్ దక్కింది. రెండో రోజు ఉదయం బౌలర్లు తాజాగా ఉన్నప్పుడు పరిస్థితులు అనుకూలించవచ్చనే ఆశతో వారు రెండో కొత్త బంతిని కూడా తీసుకోలేదు. మొత్తంగా తొలి రోజు ఆట పూర్తిగా టీమిండియాకే సొంతమైంది.

## కెప్టెన్‌గా తొలగింపు.. సూర్యకుమార్ ఫస్ట్ రియాక్షన్ ఇదే..!

**హైదరాబాద్ పెన్ పవర్:** భారత టీ20 జట్టు కెప్టెన్సీ బాధ్యతల నుంచి తొలగించిన తర్వాత సూర్యకుమార్ యాదవ్ తొలిసారి సోషల్ మీడియాలో స్పందించాడు. తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో భారత క్రికెట్ జట్టు ఫొటోను షేర్ చేశారు. “ఎంతో ప్రతిభావంతులైన ఈ ఆటగాళ్ల బృందానికి నా శుభాకాంక్షలు. రాబోయే సవాళ్లలో ఈ జట్టు విజయం సాధించాలని కోరుకుంటున్నాను” అని సూర్యకుమార్ రాసుకొచ్చాడు. కెప్టెన్సీ పోయినప్పటికీ జట్టుకు మద్దతుగా నిలిచిన అతడి క్రీడాస్ఫూర్తిని అభిమానులు మెచ్చుకుంటున్నారు.మరో పోస్ట్‌లో యువ సంచలనం వైభవ్ సూర్యవంశీని సూర్యకుమార్ అభినందించాడు. టీమ్‌ఇండియాకు వైభవ్ ఎంపికవ్వడంపై హర్షం వ్యక్తం చేశాడు. “నువ్వు ఈ అవకాశాన్ని కష్టపడి సంపాదించుకున్నావు. నీ క్రికెట్ ప్రయాణాన్ని చూడటానికి నేను ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను” అని పేర్కొన్నాడు. ఐపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్ తరఫున 776 పరుగులు చేసిన 15 ఏళ్ల వైభవ్‌ను సూర్య మనస్ఫూర్తిగా అభినందించడం విశేషం.మార్చిలోనే సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీలో భారత్ టీ20 ప్రపంచకప్ టైటిల్‌ను గెలుచుకుంది. అయితే ఆ తర్వాత జరిగిన ఐపీఎల్ మ్యాచ్‌లలో అతడు ఫామ్ కోల్పోయాడు. ప్రపంచకప్‌లో కూడా కేవలం 242 పరుగులు మాత్రమే చేయగలిగాడు. ఈ నేపథ్యంలో సెలెక్టర్లు భవిష్యత్తు ప్రణాళికల్లో భాగంగా సూర్యకుమార్‌ను పక్కనబెట్టి శ్రేయస్ అయ్యర్‌కు టీ20 కెప్టెన్సీ బాధ్యతలను అప్పగించారు.



## రగులుతున్న కసిలో లెనిన్ లవ్.. దీంతో జోరు పెరిగేనా?






అక్కినేని అఖిల్ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ ‘లెనిన్’ నుంచి ‘సోల్ ఆఫ్ లెనిన్’ అనే కొత్త సాంగ్ విడుదలైంది. జూన్ 26న సినిమా రిలీజ్ కాబోతున్నా ఇప్పటివరకు పెద్దగా ప్రమోషన్ల హడావుడి లేకపోవడంతో ఈ పాటతోనైనా బజ్ క్రియేట్ అవుతుందా అని అక్కినేని ఫ్యాన్స్ చూస్తున్నారు. నార్మల్ గా సినిమా విడుదలకు నెల రోజుల ముందే ప్రమోషన్ల వేగం పెంచుతారు. కానీ ఈ మూవీ టీమ్ మాత్రం చాలా లేట్ గా తమ పబ్లిసిటీని ఈ పాటతో మొదలుపెట్టింది.

లేటెస్ట్ గా వచ్చిన ఈ సాంగ్ ఒక రొటీన్ లవ్ సాంగ్ లా కాకుండా, కథలోని ఇంటెన్సిటీని హైలెట్ చేస్తోంది. నిజమైన ప్రేమలో ఉండే పెయిన్, స్ట్రగుల్స్ ను విజువల్ గా బాగానే ప్రెజెంట్ చేశారు. అఖిల్ తో పాటు హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే స్క్రీన్ ప్రెజెన్స్ ఆకట్టుకునేలా ఉంది. రగులుతున్న కసిలో ఇద్దరి ప్రేమ ఏదో ఛాలెంజ్ ను ఫేస్ చేయనున్నట్లు తెలుస్తోంది. తమన్ అందించిన బ్యాక్ గ్రౌండ్ స్కోర్, వాగ్దేవి వాయిస్ ఈ ఎమోషనల్ మెలోడీకి బాగా సెట్ అయ్యాయి. కళ్యాణ్ చక్రవర్తి రాసిన లిరిక్స్ కూడా డెప్త్ తో ఉన్నాయి.కెరీర్ స్టార్ట్ చేసి పదేళ్లు కావస్తున్నా అఖిల్ కు ఇప్పటివరకు సరైన కమర్షియల్ బ్రేక్ రాలేదు. ఏజెంట్ డిజాస్టర్ తర్వాత చాలా గ్యాప్ తీసుకుని చేస్తున్న సినిమా కావడంతో లెనిన్ పై అతని కెరీర్ డిపెండ్ అయి ఉంది. మురళీ కిషోర్ అబ్బూరు తెరకెక్కిస్తున్న ఈ యాక్షన్ ఎంటర్టైనర్ ను అన్నపూర్ణ స్టూడియోస్, సితార ఎంటర్టైన్మెంట్స్ కలిసి నిర్మిస్తున్నాయి. నాగార్జున, నాగవంశీ లాంటి పెద్ద నిర్మాతలు వెనకుండటం ఈ ప్రాజెక్ట్ కు ఉన్న మెయిన్ అడ్వాంటేజ్.మొదట్లో ఈ సినిమాను మే 1న రిలీజ్ చేయాలనుకున్నా, రామ్ చరణ్ పెద్ది సినిమాతో పోటీ వద్దని జూన్ 26కు మార్చారు. అయితే షూటింగ్ ఇంకా కొద్దిగా పెండింగ్ లో ఉండటం వల్లే ప్రమోషన్స్ ఆలస్యమయ్యాయనే ఒక టాక్ కూడా ఉంది. ప్రమోషన్ల పరంగా ఇప్పటివరకు సైలెంట్ గా ఉన్న మేకర్స్, ఇకపై నాన్ స్టాప్ గా

కంటెంట్ ను వదిలితేనే బాక్సాఫీస్ దగ్గర ఆశించిన ఓపెనింగ్స్ రాబట్టడం సాధ్యమవుతుంది.ఎందుకంటే మరికొన్ని పెద్ద సినిమాలు కూడా లైన్ లో ఉన్నాయి. ఈ కాంపిటీషన్ ను తట్టుకోవాలంటే కేవలం ఒక సాంగ్ తో సరిపెట్టకుండా టీజర్లు, ట్రైలర్లు, ప్రెస్ మీట్స్ తో జనాల్లో ఇంట్రెస్ట్ క్రియేట్ చేయాలి. అఖిల్ మాస్ లుక్ తో పాటు ఈ ఎమోషనల్ కంటెంట్ ఆడియన్స్ కు ఎంతవరకు రీచ్ అవుతుందో చూడాలి. మరి ఈ కొత్త సాంగ్ ఇచ్చిన బూస్ట్ తో లెనిన్ టీమ్ ప్రమోషన్ల సౌండ్ ఎంతవరకు పెంచుతుందో తెలియాలంటే కొద్ది రోజులు ఆగాల్సిందే.



**రష్మిక మందన్న అద్భుతమైన బ్లేజర్ మరియు బాడీసూట్ లుక్‌లో గ్లామ్ కోటియన్‌గా మారింది**

Printed By Published By Gantyada Apparao On Behalf Of Gantyada Apparao, Printed At Sri Sai Ganga Printers And Publishers, Flat No : 504, Bharat Towers, 5th Lane Dwarakanagar, Visakhapatnam, Andhra Pradesh - 530016, And Published At 1-17-1, Badeti Ramana Street, Near Mla House, 30th Word, Thadepalligudem , Editor Gantyada Apparao. PRGI Registration No. "APTEL/25/A2834, E-Mail : Editorpenpower@Gmail.Com, Mobile: 9059465965